ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం
లోపలి పేజీలో

కాకినాడ | సంపుటి:01 | సంచిక:102 | బుధవారం | ఏప్రిల్ 30, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-
published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



-2025-2026కు రూ.6,60,000 కోట్ల క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ
-గత సంవత్సరం కంటే 22 శాతం అధికంగా రుణ ప్రణాళిక
-రాష్ట్రానికి రూ.వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు వస్తున్నాయి
-అండగా నిలవాలని బ్యాంకర్లకు సూచన
-ఎంఎస్ఎంఈలకు బ్యాంకులు చేయూతనివ్వాలి : ముఖ్యమంత్రి చంద్రబాబు

# బ్యాంకులు సంపూర్ణ మద్దతివ్వాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 231వ ఎస్ఎల్‌బీసీ సమావేశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వచ్చే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామని... ఓవైపు స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా పనిచేస్తూనే... మరోవైపు 2029 కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి బ్యాంకులు సంపూర్ణ మద్దతివ్వాలని, 2025-26లో నిర్దేశించుకున్న క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలని మంగళవారం సచివాలయంలో జరిగిన 231వ స్టేట్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి సూచించారు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి, 2025-26 లక్ష్యాలను నిర్దేశించారు. నూరు శాతం లక్ష్యాలను అధిగమించి దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు ముఖ్యమంత్రి బ్యాంకర్లను అభినందించారు. సమావేశంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి 'ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు.

**ఆర్థిక మద్దతుకే ఎస్ఎల్‌బీసీ సమావేశాలు:**
తాను ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా తరచూ ఎస్ఎల్‌బీసీ సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం... రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని... కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని... ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగ ఆధారిత రాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయరంగానికి అండగా నిలిచామన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

**బ్యాంకుల సహకారంతోనే పురోగతి :**
డిమాండ్‌కు తగ్గట్టుగా ఏ రంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, వాటికి అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈలు, అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

2029 కల్లా పేదరికం నిర్మూలించేలా జీరోపావర్టీ-పీ4 అమలు చేసి అసమానతలు తొలిగించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టికి, మౌలిక సదుపాయాల కల్పనకు పీపీపీ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు.

మిగతా 2లో



## పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ ధోనీలా తయారుకావాలి

-వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ అధినేత వైఎస్ జగన్ సమావేశం
-పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రధాన చర్చ
-ప్రతిపక్షంలో చురుకైన పాత్ర పోషించాలని నేతలకు పిలుపు

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఈరోజు పార్టీ జిల్లా అధ్య క్షులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షంగా సమర్థవంతంగా పని చేయాల్సిన తీరుపై ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుల్లో ఉండే నిజమైన నాయకత్వ ప్రతిభ బయటపడుతుందని అన్నారు. "భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ ఏంటో తెలుస్తుంది. అప్పుడే అతడు ప్రజలకు ఇష్టమైన ఆటగాడు అవుతాడు. రాజకీయాల్లో కూడా ఇది అంతే. ప్రతిపక్షంలో మనం చేసే పనుల ద్వారానే మనల్ని మనం నిరూపించుకుంటాం. ప్రజల్లో, పార్టీలో గౌరవం, ఇమేజ్ పెరుగుతాయి. మన పనితీరుతోనే మన్ననలు పొందగలుగుతాం. అందరూ ధోనీలా తయారు కావాలి" అని చెప్పారు.జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా అధ్యక్షులకు జగన్ పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలని, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలని స్పష్టం చేశారు.

మిగతా 2లో

## 'వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్'గా వైయస్సార్‌సీపీ పని

పార్టీ జిల్లా అధ్యక్షులకు వైయస్ జగన్ నిర్దేశం సమావేశం వివరాలు వెల్లడించిన మాజీ మంత్రి మేరుగు నాగార్జున




2



## మధుసూదన్ భార్య ఆ దాడిని వివరిస్తుంటే తట్టుకోలేకపోయాము: మంత్రి నాదెండ్ల మనోహర్

-ఇటీవల జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి
-కావలికి చెందిన జనసేన సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ మృతి
-నేడు నివాళి కార్యక్రమం నిర్వహించిన జనసేన హైకమాండ్
-పాల్గొన్న పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్

## ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు రూ.50లక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం'

-పహల్గాం ఉగ్రదాడిలో మరణించినవారికి ఆర్థిక సాయం
- మహారాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం

ముంబయి:మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన రాష్ట్ర పౌరులకు ఆ రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఆరుగురు మృతుల కుటుంబాలకు రూ. 50 లక్షల చొప్పున ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ మంగళవారం వెల్లడించారు. దీంతో పాటు వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వనున్నట్లు వివరించారు. మంగళవారం మహారాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

**వీటికి కూడా కేబినెట్ ఆమోదం**
హడాస్‌పుర్ నుంచి యావత్ మధ్య రాష్ట్ర రహదారిని ఆరు వరుసలుగా విస్తరించేందుకు ఆమోదం తెలిపింది. షిప్ యార్డ్, షిప్ రీసైక్లింగ్ అభివృద్ధి పనులకు ఓకే చెప్పింది. మహారాష్ట్ర ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ 2025ని ఆమోదించింది. యాప్ ఆధారంగా నడిచే వాహనాలకు అగ్రిగేటర్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.

ముల్షీ జిల్లాలోని తెగ్‌మర్ ప్రాజెక్ట్ రివైజ్డ్ అంచనాలను రూ.488.53 కోట్లకు పెంచేందుకు అంగీకరించింది. పీఎం యశస్వీ పథకం కింద ఇచ్చే ఓబీసీ, ఈబీసీ, డీఎన్టీ స్కాలర్‌షిప్‌ల సవరించిన మార్గదర్శకాలను అమలు చేసేందుకు ఓకే చెప్పింది. ఓబీసీలకు ఇచ్చే రుణాల పరిధిని రూ. 10లక్షల నుంచి 15 లక్షలకు పెంచేందుకు అంగీకరించింది. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించింది. రైతుల కోసం సమగ్ర పంటల బీమా పథకం అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**మృతుల్లో మహారాష్ట్ర వారే ఎక్కువ**
జమ్ము కశ్మీర్ పహల్గాంలో మినీ స్విట్జర్లాండ్‌గా పిలిచే బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యటకులు మరణించగా, అనేక మంది గాయపడ్డారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ముష్కరులు అతి సమీపం నుంచి పర్యటకులపైన కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల్లో ఐఏఎఫ్ కార్పోరల్, నేవీ, ఎక్సైజ్ అధికారి కూడా మరణించారు. అయితే మృతుల్లో ఎక్కువ మంది (ఆరుగురు) మహారాష్ట్రకు చెందిన పర్యాటకులు ఉన్నారు. ముంబయికి చెందిన దిలీప్ దేసాలే, హేమంత్ జోషి సుహాస్, థానేకు చెందిన అతుల్ శ్రీకాంత్ మోని, సంజయ్ లక్ష్మణ్ లేలే, పుణెకు చెందిన సంతోష్ జగ్దాలే, కస్టోబే గనోవోటే మరణించారు.




## పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడితే అక్కడికే వెళ్లిపోండి

ఉగ్రదాడిలో అమరుడైన మధుసూదన్ కుటుంబానికి రూ.50 లక్షలు సాయం ప్రకటించిన పవన్ కల్యాణ్
-పహల్గామ్ దాడి నేపథ్యంలో డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు
-మత ప్రాతిపదిక 26 మందిని చంపినా పాక్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్న పవన్
-అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలన్న జనసేనాని
-ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-
మత ప్రాతిపదికన 26 మందిని చంపినా పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అలా మాట్లాడాలనుకుంటే పాకిస్థా న్‌కే వెళ్లిపోవాలని అన్నారు. మత ప్రాతిపదికన చంపడం సరికాదని అన్నారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో హాలులో జనసేన పార్టీ తరఫున నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలని అన్నారు.కశ్మీర్ భారత్‌లో భాగమని, ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదని చెప్పారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్‌రావు కుటుంబానికి పార్టీ తరఫున రూ.50 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. సత్యం మాట్లాడాలంటే చాలా ధైర్యం కావాలని చెప్పారు. చనిపోయిన మధుసూదన్‌రావు ఎవరికి హాని చేశారని కుటుంబాన్ని తీసుకొని కశ్మీర్‌కు వెళ్తే చంపేశారని పవన్ అన్నారు.

**గుర్తింపుకార్డు అడిగి కాల్చి చంపారు:** కశ్మీర్ మనది కాబట్టే అక్కడికి వెళ్లామని అలానే ఉగ్రవాదులు గుర్తింపుకార్డు అడిగి కాల్చి చంపారు మధు భార్య చెప్పారని పవన్ తెలిపారు. హిందువులకు ఉన్న దేశం ఇదొక్కటేనని పవన్ తెలిపారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## పలాస జాతీయ రహదారిపై సిమెంట్ లారీ బోల్తా

ప్రజాభూమి పలాస:
పలాస మండలం రామకృష్ణాపురం గ్రామ సమీపం లో గల జాతీయ



రహదారిపై సోమవారం ప్రమాదం చోటు చేసుకుంది విశాఖపట్నం నుంచి కలకత్తా వైపు సిమెంట్ లోడ్ తో వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే బోల్తా కొట్టింది ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు విషయం తెలుసుకున్న హైవే సిబ్బంది పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ని క్లియర్ చేశారు

# పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడితే అక్కడికే వెళ్లిపోండి

మొదటిపేజీ తరువాయి
ఇక్కడ కూడా ఉండొద్దంటే ఎక్కడికి పోవాలని అన్నారు. యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలని మత కలహాలు సృష్టించే వారిపై అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని పవన్ కల్యాణ్ అన్నారు. కశ్మీర్‌లో జరిగితే ఆ ప్రకంపనలు మనకు తగిలాయని సరిహద్దు నియంత్రణ వద్ద విధులు చాలా కష్టమని అన్నారు. ఉగ్రవాదులను ఎలాంటి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని వివరించారు.

### హిందువులకు ఉన్నది ఒక్కదేశమే .. అది భారత్

అతి మంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని తేల్చి చెప్పారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు.

### మా అబ్బాయికి పిచ్చి కలలు వస్తుంటే సైకియాట్రిస్ట్ కు చూపించాం...



మధుసూదన్ కొడుకు పరిస్థితి బాధాకరం: పవన్ కల్యాణ్

పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన జనసేన క్రియాశీలక సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ రావుకు జనసేన పార్టీ నివాళి కార్యక్రమంలో పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన, తండ్రిని పోగొట్టుకుని మధుసూదన్ కుమారుడు అనుభవిస్తున్న మానసిక వేదనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు నివాళి అర్పించే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కళ్లెదుటే తండ్రిని ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని చూసిన పదేళ్ల బాలుడి పరిస్థితిని తలచుకుని ఉద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఇటీవల సింగపూర్ లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని గుర్తుచేసుకున్నారు. "మొన్న జరిగిన అగ్ని ప్రమాదంలో నా కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అయినా కూడా, కింద పడిపోయినట్లు కలలు వస్తున్నాయని భయపడుతున్నాడు. దీనికే మేము ఆందోళన చెంది సైకియాట్రిస్ట్ కు చూపిస్తున్నాం" అని తెలిపారు.ఈ చిన్న సంఘటనకే తన కుమారుడు భయపడుతుంటే, కళ్ల ముందే తండ్రిని అత్యంత దారుణంగా ఉగ్రవాదులు కాల్చి చంపుతుంటే చూసిన పదేళ్ల బాలుడు మధుసూదన్ రావు కుమారుడి మానసిక పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని పవన్ అన్నారు. ఆ పసి బాలుడు అనుభవిస్తున్న వేదన వర్ణనాతీతమని, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతిచెందిన క్రియాశీలక జనసైనికుడు మధుసూదన రావు గారి కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సహాయం ప్రకటిస్తున్నానని పవన్ తెలిపారు. ఇది ఆర్థిక సాయంలా కాకుండా వారి కుటుంబానికి మేమున్నాం అనే భరోసా ఇస్తుందని భావిస్తూ, భవిష్యత్తులో అన్ని విధాలుగా ఎవరి కుటుంబానికి అండగా ఉంటాం అని వెల్లడించారు.

# బ్యాంకులు సంపూర్ణ మద్దతివ్వాలి

మొదటిపేజీ తరువాయి

### అన్ని ప్రాంతాల అభివృద్ధి మా విధానం :

విశాఖ ఆర్థికాభివృద్ధిలో అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అలాగే అమరావతి భవిష్యత్ అవకాశాలకు వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చి ది ద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని, మత్స్యకారులు మధ్యవర్తుల ప్రమేయంతో నష్టపోతున్నారని... వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని సూచించారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్విని యోగం చేసుకుంటే అద్భుతాలు చేయొచ్చని దీనికి బ్యాంకర్ల మద్దతు అవసరమన్నారు.

### అన్నివర్గాలకు విరివిగా రుణాలు :

ఇంటికో ఎంట్రప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న ముఖ్యమంత్రి ఆశయం మేరకు క్రెడిట్ ప్లాన్ అమలు చేస్తున్నామని... ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ముఖ్యమంత్రికి బ్యాంకర్ల తెలిపారు. ప్రత్యేకంగా మహిళా ఎంట్రప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు విరివిగా అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఎడ్యుకేషన్, హౌసింగ్ విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.

### లక్ష్యాన్ని మించి క్రెడిట్ ప్లాన్ అమలు :

2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు లక్ష్యం పెట్టుకోగా, లక్ష్యాన్ని అధిగమించి రూ.6,83,672 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. ఇది లక్ష్యంలో 127 శాతం వృద్ధి. ఇందులో ప్రయారిటీ సెక్టార్‌కు రూ.4,14,824 కోట్లు, నాన్ ప్రయారిటీ సెక్టార్‌కు రూ.2,68,848 కోట్లు అందించాయి. వ్యవసాయరంగం :గడిచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగం వరకు చూస్తే క్రెడిట్ ప్లాన్ రూ.2,64,000 కోట్లు లక్ష్యం కాగా, అంతకు మించి రూ.3,07,089 కోట్లు బ్యాంకులు అందించాయి. ఇది లక్ష్యంలో 116 శాతం వృద్ధి. ఇందులో ఖరీఫ్‌లో రూ.1,69,797 కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు అందించాయి.

### ఎంఎస్ఎంఈలు :

అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఎంఎస్ఎంఈ రంగాలకు ఈసారి భారీఎత్తున్న క్రెడిట్ ప్లాన్ అమలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం మొత్తం రూ.87,000 కోట్ల లక్ష్యానికి గాను... రూ.95,620 కోట్లు ఇచ్చాయి. ఇది లక్ష్యంలో 110 శాతం వృద్ధి. ఇందులో మైక్రో ఎంట్రప్రైజెస్‌కు రూ.49,552 కోట్లు, స్మాల్ ఎంట్రప్రైజెస్‌కు రూ.27,632 కోట్లు, మీడియం ఎంట్రప్రైజెస్‌కు రూ.18,138 కోట్లు, ఇతర వాటికి రూ.298 కోట్లు అందించాయి.

### వృద్ధి శాతం తగ్గడంపై ప్రశ్నించిన ఆర్థిక మంత్రి :

మరోవైపు క్రెడిట్ ప్లాన్ అమలులో ప్రతీ ఏటా వృద్ధి రేటు పడిపోవడంపై బ్యాంకర్లను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. 2021-22 సంవత్సరంలో లక్ష్యంలో వృద్ధి 133 శాతం, 2022-23లో 163 శాతం, 2023-24లో 138 శాతం ఉండగా... 2024-25లో లక్ష్యంలో వృద్ధి 127 శాతమే ఉండటంపై వివరణ అడిగారు.

### 2025-2026 క్రెడిట్ ప్లాన్ ఇలా :

2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు ఉండగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి 22 శాతం అధికంగా రూ.6,60,000 కోట్లకు లక్ష్యాన్ని పెంచారు. ఇందులో వ్యవసాయ రంగం లక్ష్యం రూ.3.06,000 కోట్లు, ఎంఎస్ఎంఈ రూ.1,28,000 కోట్లు ఉంది. మొత్తం ప్రాధాన్యరంగానికి రూ.4,58,000 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ.2,02,000 కోట్లు లక్ష్యంగా నిర్దేశించారు.

## మధుసూదన్ భార్య ఆ దాడిని వివరిస్తుంటే తట్టుకోలేకపోయాము: మంత్రి నాదెండ్ల మనోహర్



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-
జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ రావుకు జనసేన అగ్రనేతలు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, పహల్గామ్ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.సామాన్య అరటి పండ్ల వ్యాపారి కుటుంబంలో పుట్టి, కష్టపడి చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా మంచి జీవితం గడుపుతున్న మధుసూదన్ రావు ఉగ్రవాదుల దాడిలో మరణించడం అత్యంత బాధాకరమని న్నారు. దాడి జరిగిన తీరును ఆయన భార్య వివరిస్తుంటే తట్టుకోలేకపోయానని ఆవేదన చెందారు.ఈ ఘటన జరిగిన వెంటనే పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించామని నాదెండ్ల తెలిపారు. మృతుడి ఆత్మశాంతికి వివిధ కార్యక్రమాల ద్వారా నివాళులర్పించామని, భారతీయుల ఐక్యతను చాటేందుకు మానవహారం కూడా నిర్వహించామని వివరించారు. పార్టీ శ్రేణులలో జాతీయ వాదాన్ని పెంపొందించేలా పవన్ కల్యాణ్ పార్టీని నిర్మించారని పేర్కొన్నారు.పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా దీటైన, బలమైన సమాధానం ఇస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ ధోనీలా తయారుకావాలి

మొదటిపేజీ తరువాయి
"మనం రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాలకే అంకితం చేశామన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు లభించిన అవకాశాలను వృథా చేసుకోకూడదు" అని సూచించారు.జిల్లా స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకొస్తేనే ప్రజలకు మరింత చేరువ కాగలమని జగన్ అన్నారు. తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరింత మంచి చేయగలమని, ఆ తపనతోనే రాజకీయాలు చేస్తున్నామని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ప్రతి ఇంట్లో తన ఫోటో ఉండాలనుకున్నానని, అదే స్ఫూర్తితో జిల్లా అధ్యక్షులు కూడా తమ సేవలతో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. పార్టీ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులకు సూచించారు.

## 'వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్'గా వైయస్సార్‌సీపీ పని

ప్రజాభుమి ప్రతినిధి,తాడేపల్లి:
రాష్ట్రంలో 'వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్'గా వైయస్సార్‌సీపీ పని చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్ నిర్దేశించారని మాజీ మంత్రి, పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున వెల్లడించారు.ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఏం మాట్లాడారంటే..:"ఆ బాధ్యత పార్టీపై ఉంది: రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ నిర్దేశించారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, ప్రజాసమస్యలపై ఉద్యమించేందుకు సిద్దంగా ఉండేలా పార్టీని సమాయత్తం చేయాలని ఆయన ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమై, ప్రజల గోడు పట్టించుకోని నిర్లక్ష్యం తాండవిస్తోందని, దీనిపై ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని జగన్ గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారికి వైయస్ఆర్‌సీపీ అండగా ఉండాలనే కోణంలో సమావేశంలో జగన్ పలు అంశాలు నిర్దేశించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ, కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేయడంతో పాటు, పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గ సమన్వయకర్త నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులు పూర్తి సమన్వయంతో పని చేయాలని కోరారు.హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలి: రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయి. బాధితులకు అన్యాయం జరుగుతున్న ప్రతిచోటా వైయస్ఆర్‌సీపీ ఉండాలని వైయస్ జగన్ సూచించారు. ప్రజలకు కూటమి పార్టీలు 143 వాగ్ధానాలను ఇచ్చాయి. సూపర్ సిక్స్ కాస్తా గాలికి వదిలేశారు. గత వైయస్ఆర్‌సీపీ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు, ప్రజల జీవన ప్రమాణాల్లో తీసుకువచ్చిన మార్పులను మరోసారి గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు వాగ్దానాల అమలు అనేది ఎక్కడా లేదు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు జరుగుతోంది. సంక్షేమ పథకాలు పేదలకు చేరువ కావడం లేదు. విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పేదలు తమ పిల్లలను చదివించుకోలేక, బడికి పంపాల్సిన పిల్లలను కూలికి పంపుతున్నారు. ఇటువంటి స్థితిలో వైయస్సార్‌సీపీ వారికి అండగా నిలబడుతుంది. రైతులను పట్టించుకునే తీరికే కూటమి ప్రభుత్వానికి లేదు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయంలో రైతేరాజుగా ప్రాధాన్యత ఇచ్చాం. రైతుభరోసా ద్వారా రైతులకు అండగా నిలిచాం. విత్తనం నంచి విక్రయం వరకు ఆర్బీకేల ద్వారా ఆనాడు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఆదుకుంది. నేడు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇటీవలే గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్ళిన వైయస్ జగన్‌కి మిర్చిరైతులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. దీనిపై వెంటనే సీఎం చంద్రబాబు స్పందించి కేంద్రానికి ఒక లేఖ రాసి, కేంద్రం ద్వారా మిర్చి కొనుగోళ్ళు చేయిస్తామంటూ ఒక ప్రకటన చేసి, చేతులు దులుపుకున్నారు. ఆ తరువాత మిర్చి రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పుడు మిర్చి రైతులు కనీస ధరలు లేక, అప్పులపాలై దారుణ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. మిర్చి రైతులకు అండగా వైయస్ఆర్‌సీపీ కూటమి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడంతో పాటు, రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తే ఏ రకంగా మిర్చి రైతులను ఆదుకుంటామో కూడా వారికి ఒక భరోసాను కల్పించాలని వైయస్ జగన్ నిర్ధేశించారు. పొగాకు రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో పొగాకు రైతులు తమ పంటను వ్యాపారులు కనీస మద్దతు ధరకు కూడా కొనుగోలు చేయడం లేదని చెబితే, సదరు వ్యాపారుల ఫ్యాక్టరీలకు కరెంట్ తీసేస్తాను అంటూ చంద్రబాబు డ్రామాలు ఆడారు. పొగాకు రైతులను అప్పటికప్పుడు నమ్మించి పంపి, ఆ తరువాత వారి గోడును కనీసం పట్టించుకోని ఘనుడు చంద్రబాబు. అదే వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం పొగాకు రైతుల విజ్ఞప్తులకు స్పందించి వ్యాపారులు తప్పకుండా కొనుగోలు చేయాలని, లేని పక్షంలో మేమే కొనుగోలు చేస్తామని చెప్పి, మార్క్‌ఫెడ్ ద్వారా రూ.200 కోట్లకు పైగా వెచ్చించి మద్దతుధరకు కొనుగోలు చేయించారు. అదీ వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ చిత్తశుద్ధి. ఈరోజు మార్కెట్‌లో క్వింటా పొగాకు రూ.36 వేలు ధర పలకాల్సి ఉండగా, మార్కెట్‌లో రూ.22 వేలకు కూడా కొనడం లేదు. అందుకే పొగాకు రైతుల పక్షాన ఉద్యమించడానికి వైయస్ఆర్‌సీపీ సిద్ధంగా ఉండాలని సమావేశంలో శ వైయస్ జగన్ నిర్దేశించారని "మాజీ మంత్రి మేరుగు నాగార్జున వివరించారు

## వైఎస్ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ:వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి మంజూరైన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో ఈరోజు విచారణ విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావా లని అవినాశ్ రెడ్డి తరపు న్యాయవాదులు సర్వోన్నత న్యాయ స్థానాన్ని అభ్యర్థించారు.ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాతో కూడిన ధర్మాసనం సానుకూలంగా స్పందించింది. కౌంటర్ దాఖలుకు సమయం ఇస్తూ, తదుపరి విచారణను జులై చివరి వారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, అప్పటికి తన పదవీకాలం ముగియనున్నందున, ఈ కేసు విచారణను వేరొక ధర్మాసనానికి బదిలీ చేసే అవకాశం ఉందని జస్టిస్ ఖన్నా సూచనప్రాయంగా తెలిపారు.విచారణ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తాజా దర్యాప్తు నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. సీబీఐ అధికారి రాంసింగ్‌తో పాటు వివేకా కుమార్తె సునీతారెడ్డి, ఆమె భర్తపై గతంలో నమోదైన కేసు పూర్తిగా కక్షసాధింపు చర్య అని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. ఇద్దరు పోలీసు అధికారులను అడ్డం పెట్టుకుని ఎంపీ అవినాశ్ రెడ్డే ఈ కేసును బనాయించారని ఆరోపించింది. అవినాశ్ రెడ్డి బెయిల్‌పై బయట ఉంటే సాక్ష్యాలను తారుమారు చేయడం, సాక్షులను ప్రభావితం చేయడం లేదా బెదిరించడం వంటివి చేస్తారనడానికి ఈ ఘటనే నిదర్శనమని ప్రభుత్వం తరపు న్యాయవాదితో పాటు, సునీత తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదించారు. అందువల్ల అవినాశ్ రెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న ధర్మాసనం, విచారణను వాయిదా వేసింది.

## పాకిస్థాన్ ను నాలుగు ముక్కలు చేయాలి: సుబ్రహ్మణ్యస్వామి సంచలన ట్వీట్

బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుబ్రమణ్యస్వామి చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం రాజకీయ, దౌత్య వర్గాల్లో తీవ్ర చర్చకు కారణమైంది. పాకిస్థాన్ ను విచ్ఛిన్నం చేసి, నాలుగు ప్రాంతాలుగా విభజించాలంటూ ఆయన చేసిన సూచన ప్రకంపనలు సృష్టిస్తోంది."పాకిస్థాన్ ను విచ్ఛిన్నం చేయడమే మన దీర్ఘకాలిక లక్ష్యం" అని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. పాకిస్తాన్‌లోని బలూచిస్థాన్, సింధ్, పఖ్తూనిస్థాన్ ప్రాంతాలు విడిపోయి స్వతంత్ర దేశాలుగా ఏర్పడాలని ఆయన అన్నారు. పాక్ లోని పశ్చిమ పంజాబ్ ప్రాంతాన్ని వ్యంగ్యంగా 'బకిస్థాన్' అని సంబోధిస్తూ, దానిని శత్రువుగా చూడాలని అభిప్రాయపడ్డారు.ఈ ట్వీట్ ద్వారా, పాకిస్థాన్ లోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న వేర్పాటువాద ఉద్యమాలకు స్వామి పరోక్షంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా బలూచిస్థాన్, సింధ్, పఖ్తూనిస్థాన్ లలో దశాబ్దాలుగా స్వాతంత్ర్య ఆకాంక్షలు, అసంతృప్తి కొనసాగుతున్న నేపథ్యంలో స్వామి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బలూచిస్థాన్ ప్రాంతానికి చెందిన బలోచ్ లిబరేషన్ ఆర్మీ వంటి సంస్థలు పాక్ ప్రభుత్వంతో పోరాడుతున్న విషయం తెలిసిందే. ఇదే తరహా అభిప్రాయాలను గతంలో ఇతర బీజేపీ నేతలు కూడా వ్యక్తం చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఇటీవల మాట్లాడుతూ, బలూచిస్థాన్ స్వాతంత్ర్య ఉద్యమం కారణంగా పాకిస్థాన్ నుంచి విడిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే కూడా 2025 నాటికి పాకిస్తాన్ మూడు ముక్కలవుతుందని (బలూచిస్థాన్, పఖ్తూనిస్థాన్, పంజాబ్) అభిప్రాయపడ్డారు. స్వామి తాజా ట్వీట్ ఈ చర్చను మరోసారి తెరపైకి తెచ్చింది.

## ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేయాలి : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి, గుంటూరు
రాజధాని అమరావతి పున: నిర్మాణం కోసం మే 2వ తేదీన విచ్చేయుచున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడుల మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కోరారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఉన్న మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పర్యటనలో పాల్గొనే ప్రజల పట్ల, అమరావతి ప్రాంతంలో అధికారులు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పర్యటనలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అమరావతి ప్రాంతంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులు,సిబ్బంది తగిన ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలన్నారు.<

ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా తాగునీటి ఏర్పాటు, మజ్జిగ ప్యాకెట్లు, రవాణా ఏర్పాట్లు, సేద తీర్చుకునేందుకు స్టాల్స్, చలివేంద్రాల ఏర్పాటు వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల నుంచి సుమారు 90,000 మందికి పైగా పాల్గొనే అవకాశం ఉంటుందని అంచనా వేయడం జరిగిందని, వారికి ఎటువంటి లోటు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

అలానే పర్యటన అనంతరం సభ ముగిశాక ప్రజలు సురక్షితంగా తిరిగి వారి గమ్యస్థానాలకు చేరేలా ప్రభుత్వం భరోసా కల్పించేలా అధికారులు పనిచేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మంత్రి జనార్దన్ రెడ్డి తో పాటు గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నసీర్ అహ్మద్, గల్లా మాధవి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీల, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళ సంరక్షణ ధ్యేయంగా వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది...

## కుట్టు మిషన్ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ప్రజా భూమి విశాఖ జిల్లా



దక్షిణ నియోజకవర్గం పరిధిలో జ్ఞానాపురం, డ్వాక్రా బజార్, గుడారి గోతులు, లక్ష్మీటాకిస్ ప్రాంతాల్లో కుట్టుమిషన్ కేంద్రాలు ప్రారంభంకుట్టుమిషన్ ల కేంద్రాల వద్దకు అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళలుమహిళ సంరక్షణ ధ్యేయంగా వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అనేక సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈరోజు దక్షిణ నియోజవర్గం లో పలు ప్రాంతాల్లో కుట్టు మిషన్ (టైలరింగ్) కేంద్రాలను ఎమ్మెల్యే వంశీ ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలందరికీ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి, వారి ఉపాధి మెరుగుపరచడంలో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన కుట్టుమీష కేంద్రాలలో 90 రోజులపాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం కుట్టు మిషన్ కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా మహిళ సంఘాల వారికి ఎంతో చేయూతనిస్తుందని, 10 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందించి వారి అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందని, మహిళలు సొంతంగా ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ఈ కేంద్రం నందు ట్రైనింగ్ తీసుకుంటున్న వారందరూ వృత్తి నైపుణ్యాన్ని బాగా పెంపొందిచుకోవాలని, సొంతంగా ఉపాధి పొందే విధంగా శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, బీసీ సంక్షేమ అధికారులు, పద్మ గారు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ లేఖ

ప్రజా భూమి విశాఖ జిల్లా




జీవీఎంసీ మేయర్,డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానంలోను మేయర్ ఎన్నికలోనూ జనసేన కీలక పాత్ర పోషించింది.జనసేన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు,పార్టీ నేతలు, జనసైనికులు,విశాఖ నగర ప్రజలు...జనసేన అభ్యర్థిని డిప్యూటీ మేయర్ కావాలని కోరుకుంటున్నారు మన పార్టీకి డిప్యూటీ మేయర్ పదవిని కోరుకునే అర్హత సంపూర్ణంగా ఉంది నన్ను మినహాయించి,డిప్యూటీ మేయర్ గా సరైన అభ్యర్థిని చెయ్యాలని హృదయపూర్వకంగా కోరుతున్నానుఉమ్మడి విశాఖలో పార్టీ ని బలోపేతాన్ని దృష్టిలో పెట్టుకొని తగు నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాను. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో లేఖను అందజేసిన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

# హైవే అధికారులు నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదం

## తృటిలో తప్పిన పెను ప్రమాదం .

## కారుని వెనకనుంచి ఢీ కొట్టిన వ్యాన్ కారులో ఏడుగురు ప్రయాణికులు

ప్రజా భూమి గండేపల్లి .




హైవే అధికారుల నిర్లక్ష్యంతో మల్లేపల్లి గ్రామ శివారులో పెట్రోలు బంకు ఎదురుగా రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి తాళ్లూరు గ్రామం నుండి ఏడుగురు కారులో తిరుపతి ప్రయాణమయ్యారు. అయితే మల్లేపల్లి గ్రామ శివారికి వచ్చేసరికి హైవే అధికారులు ఏర్పాటు చేసిన సేఫ్టీ కోన్ గాలికి ఎగిరి రోడ్డు మధ్యలో పడింది.దీంతో ముందు వెళ్తున్న బైకు సడన్ బ్రేక్ కొట్టడంతో వెనకున్న కారు ఆగింది. దీంతో వెనక వస్తున్న వ్యాను కారుని వెనకనుంచి ఢీకొట్టింది. వ్యాను నెమ్మదిగా రావడంతో కార్ లో ఉన్నవారికి ఎటువంటి గాయాలు కాలేదు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న సరే అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం తృటిలో తప్పిందని లేదంటే వారి పరిస్థితి ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 2025 జూన్ కి హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ

**-2026 జూన్ కి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా చంద్రబాబు లక్ష్యంను చేరుకోవాలి.**

**-ఇరిగేషన్ ఉన్నతాధికారులతో మంత్రి నిమ్మల సమీక్ష.**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



2025 జూన్ కి హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేయడంతో పాటు, 2026 జూన్ కి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా, చంద్రబాబు లక్ష్యంను మనం అందుకోవాలి అని అన్నారు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. మంగళవారం అమరావతి సచివాలయంలో పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులపై ఆయా ప్రాజెక్టుల సిఈలు, ఎస్ఈలు, ఈఈలు మరియు ఏజెన్సీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారాయన. ఈ సమీక్షలో మంత్రితో పాటు ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇటీవలే హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులను ప్రత్యక్షంగా పరిశీలించనప్పుడు పనులు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జరుగడంలేదని అన్నారు. సీజన్ మొదలయ్యే నాటికి హంద్రీనీవా ప్రధాన కాలువ మొదటి దశ పనులు పూర్తవ్వాలని అధికారులు, ఏజెన్సీలకు దిశా నిర్దేశం చేశారు. త్వరలోనే హంద్రీనీవా ప్రాజెక్టు పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటించి, పనులపై సమీక్ష చేస్తారని అందుకు తగ్గట్టుగా పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.

పోలవరం ఎడమ కాలువ పనులైతే నత్తనడకన సాగుతున్నాయని, అనుకున్న సమయానికి పనులు పూర్తిచేసేలా, మెషినరీ, డంపర్లు, ఎక్సకవేటర్లు, బ్యాచింగ్ ప్లాంట్లు, రోలర్లు ఏర్పాటు చేసుకోవాలని ఏజెన్సీలను ఆదేశించారు. ఇచ్చిన గడువు లోగా పనులు పూర్తికాకపోతే ఏజెన్సీలు, సంబందిత అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పోలవరం ప్రాజెక్టును మే నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు, ప్యానల్ ఆఫ్ ఎక్స్పర్ట్స్ కమిటీ సందర్శించనుందని, ఈలోగా ఈసిఆర్ఎఫ్ డ్యాంకు సంబంధించిన డిజైన్స్ తీసుకోవాలని పోలవరం సీఈకు సూచించారు మంత్రి నిమ్మల. ముందుగా గ్యాప్-1 లో ఈసిఆర్ఎఫ్ ధ్యాం నిర్మాణ పనులు పూర్తిచేసేలా డిజైన్స్ తీసుకోవాలని, వెంటనే గ్యాప్-2 పనులు కూడా మొదలుపెట్టేలా నిపుణుల కమిటీ నుండి అనుమతులు పొందాలని సూచించారు. ప్రస్తుతం గ్యాప్2లో ధయాఫ్రంవాల్ నిర్మాణ పనులు చురుకుగానే జరుగుతున్నాయని, ఇప్పటికి రెండు కట్టర్లు, రెండు గ్రాబర్ల సాయంతో 217 మీటర్లు నిర్మాణం పూర్తైందని, మే మొదటి వారంలో మూడో కట్టర్ తో పనులు మొదలుపెడతామని ప్రాజెక్టు అధికారులు మంత్రి కి తెలిపారు. అదేవిధంగా వర్షాకాలం మొదలయ్యే లోపు ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాం పనులను మే చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులకు, ఏజెన్సీ ప్రతినిధులుకు సూచించారు.ఇంక వెలిగొండ ప్రాజెక్ట్ లో టన్నెల్-2 లో బెంచింగ్, లైనింగ్ పనులు ఏప్రియల్ నెలలో నిర్దేశించిన లక్ష్యానికి చేరుకోకపోవడం పై అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు. వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్, లైనింగ్, రిటైనింగ్ వాల్ కు వెను వెంటనే 10 రోజులలో టెండర్లు పిలిచి, పనులను ఏజెన్సీలు వెంటనే మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వచ్చే సమీక్ష నాటికి ఆయా ప్రాజెక్టుల పనుల్లో పురోగతి కనిపించాలని అధికారులను ఆదేశించారు.

# పీ4 మహా యజ్ఞంలో తొలి అడుగు

- రాష్ట్రంలోనే మొదటిసారిగా ముప్పాళ్లలో బంగారు కుటుంబాలకు మార్గదర్శుల సాయం
- భవిష్యత్తుకు భరోసాతో పేదలకు తీరనున్న వెతలు
- ఈ నలుగురు మార్గదర్శుల స్ఫూర్తి నాలుగు లక్షల మందికి ఆదర్శం కావాలి
- ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ముప్పాళ్లలో పడిన అడుగులు
- ఆర్థిక చేయూతే కాదు.. పేదరికం నుంచి బయటపడేంత వరకు మార్గనిర్దేశం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం ప్రారంభించిన పీ 4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమంలో మరో గొప్ప ముందడుగు పడింది. రాష్ట్రంలోనే తొలిసారిగా నందిగామ నియోజకవర్గం, ముప్పాళ్లలో బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. కేవలం ఆర్థిక సహాయం అందించి ఊరుకోవడమే కాదు.. ఓ పేద కుటుంబాన్ని పేదరికం నుంచి పూర్తిగా బయటపడే వరకు, ఆర్థికంగా నిలదొక్కుకొని సమాజంలో సగర్వంగా నిలబడేవరకు, ఆ కుటుంబం కూడా మార్గదర్శిగా ఎదిగేందుకు మార్గదర్శులు భరోసా కల్పించే ఈ బృహత్తర కార్యక్రమంలో తొలిగా నలుగురు మార్గదర్శులు తాము దత్తత తీసుకున్న కుటుంబాలకు సహాయం అందించారు. కలెక్టర్ లక్ష్మీశ, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య.. మార్గదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి క్రక్స్ బయోటెక్ ద్వారా పగడాల నాగరత్నం కుటుంబానికి, సెంటిని బయో ప్రొడక్ట్స్ ద్వారా కొండ్రు వెంకటరావమ్మ కుటుంబాలకు ఆటోలు అందజేశారు. ప్లైవుడ్ కంపెనీ ద్వారా పగడాల నాగరత్నం, కొండ్రు వెంకటరావమ్మ, ఉప్పెల్లి నాగజ్యోతి, బొబ్బా శ్రీలక్ష్మి, పగడాల ప్రియాంక, బోల్నిది శిరీషలకు కుట్టు మిషన్లు అందజేశారు. అంబా కోచ్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా బంగారు కుటుంబ సభ్యులు కె.లక్ష్మయ్య, కె.రమాదేవి దంపతులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. అదేవిధంగా మరో 9 మందికి అవసరమయ్యే మందులతో మెడికల్ కిట్లు అందజేశారు.

**పేదరికం నుంచి పూర్తిగా బయటపడే వరకు చేయిపట్టి నడిపించే మిషన్ పీ4: కలెక్టర్ లక్ష్మీశ**

కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చంద్రునిపై అడుగుపెట్టిన మొదటి వ్యక్తిగా గుర్తింపు సాధించిన సమయంలో నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్.. ఇక్కడ పడింది చిన్న అడుగే కావొచ్చు.. కానీ, మానవాళికి ఇది అతిపెద్ద ముందడుగు అన్నారు. ఈ రోజు ముప్పాళ్లలో నలుగురు మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాలు స్వయం సమృద్ధి సాధించేందుకు చేసిన ఈ సహాయపు చిన్న అడుగు పేదల జీవితాల్లో గొప్ప వెలుగు అని, ఈ స్ఫూర్తితో మరో నాలుగు లక్షల మంది మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈలు కూడా ఈ గొప్ప కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమం ఒక్కరోజుతో అయిపోయేది కాదని.. ఎన్టీఆర్ జిల్లాలోని 96 వేల కుటుంబాలూ అభివృద్ధి చెందే వరకు కొనసాగుతుందని, ఆయా కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానించి, సమాజంలో ఉన్నతంగా ఎదిగే వరకు మార్గదర్శుల ద్వారా సహాయ సహకారాలు అందుతాయన్నారు. సీఎస్ఆర్ మాదిరి కాకుండా పీ4 అనేది ఓ వినూత్న కార్యక్రమమని.. రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ, ప్రపంచంలోనూ ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదాహరణకు బంగారు కుటుంబంలో ఏడో తరగతి చదువుతున్న ఓ అమ్మాయికి డాక్టర్ కావాలనే కోరిక ఉంది. ఆ చిన్నారి డాక్టర్ కలను సాకారం చేసుకునేందుకు ఏ కాలేజీలో చేరాలి? ఏ కోర్సు చేయాలి? శిక్షణ ఎక్కడ తీసుకోవాలి? ఇలా ప్రతి విషయంలోనూ మార్గదర్శి చేయిపట్టి నడిపించే ఓ విశిష్ట కార్యక్రమం పీ4 అని వివరించారు. ఇప్పుడు మార్గదర్శులు అందించే సహాయసహకారాలు ఆసరాగా మరో నాలుగైదేళ్లలో బంగారు కుటుంబాలు కూడా మార్గదర్శులుగా ఎదగాలి.. అదే ఈ మిషన్ లక్ష్యమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. మార్గదర్శులు అందించే ప్రతి రూపాయి, ప్రతి సాయం అత్యంత పారదర్శకతతో మార్గదర్శులకు వెళ్తుందని, ఈ రోజు ముప్పాళ్లలో జరిగిన కార్యక్రమమే ఇందుకు నిదర్శనమని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఓ గొప్ప కార్యక్రమంలో భాగస్వాములవుతున్న మార్గదర్శకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

**గొప్ప విజనరీ మన ముఖ్యమంత్రి: ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య**

గొప్ప దార్శనికత ఉన్న ముఖ్యమంత్రిగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉందని, మనం రేపటి గురించి ఆలోచిస్తే ఆయన 20 సంవత్సరాల తర్వాత గురించి కూడా ఆలోచిస్తారని నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ముప్పాళ్లలో జరిగిన మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారని.. బంగారు కుటుంబాలను, మార్గదర్శులను ఒకేవేదికపైకి తీసుకొచ్చారన్నారు. అప్పటి నుంచి నిరంతరం కుటుంబాల స్థితిగతులను తెలుసుకొని మార్గదర్శులతో అనుసంధానించి, వారు ఆర్థికంగా, తమ కాళ్లపై తాము నిలబడేలా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈరోజు జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషానిస్తోందన్నారు. కలెక్టర్‌గారి సారథ్యంలో పీ4 కార్యక్రమం ఇలా ముందుకెళ్తుండటం చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సాయం అందించే కార్యక్రమం రాష్ట్రంలోనే తొలిసారిగా ముప్పాళ్లలో జరిగినందుకు చాలా ఆనందంగా ఉందని శాసనసభ్యులు పేర్కొన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి, జిల్లా అధికార యంత్రాంగానికి, మార్గదర్శులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# గిరిజన ప్రాంతాల్లో ఈప్రభుత్వం వచ్చాక రూ.1300 కోట్లతో అభివృద్ధి పనులు

**-లక్ష ఎకరాల్లో అరకు కాఫీ పెంపకానికి చర్యలు**

**-గిరిజన ప్రాంతాల్లో 1000 కోట్ల రూ.లతో రహదారుల అభివృద్ధి**

**-1600 గిరిజన గ్రామాల్లో తాగునీటి వసతి కల్పించేందుకు కృషి**


**-1100 అంగన్వాడీ కేంద్రాల్లో 53 కోట్ల రూ.లతో తాగునీటి సౌకర్యం**

**-6 ఐటిడిఏల్లో ఒక్కొక్కటి కోటి రూ.ల ఖర్చుతో 6 గిరిజన బజారులు ఏర్పాటు చర్యలు**

**-ప్రతి గిరిజన అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక కంటెయినర్ ఆసుపత్రి**

**-రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి,




ఏప్రిల్:రాష్ట్రంలో ఈకూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక ఇప్పటి వరకూ గిరిజన ప్రాంతాల్లో 1300 కోట్ల రూ.లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరకు కాఫీని లక్ష ఎకరాల్లో సాగు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కృషి జరుగుతోందని తెలిపారు.ఇప్పటికే పార్లమెంట్ భవనంలోను,రాష్ట్ర అసెంబ్లీ భవనంలోను అరకు కాఫీ ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా విస్తృత ప్రచారం కావించడం జరిగిందని అన్నారు.గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలను పూర్తిగా నివారించేందుకు 1000 కోట్ల రూ.లతో మారుమూల ప్రాంతాలన్నిటికీ మెరుగైన రహదార్లను అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు.అదే విధంగా 1600 గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యాన్ని కల్పించడంతో పాటు,156 కోట్ల రూ.లతో పలు మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు.గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి దోహదపడే తాగు,సాగునీరు ,రహదార్లు,విద్య,వైద్య సౌకర్యాలపై అధికదృష్టి సారించడం జరిగిందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు.గత ప్రభుత్వం సకాలంలో యుసిలను కేంద్రానికి పంపక పోడవంతో కేంద్రం నుండి నిధులు మంజూరు కాక ఆయా పనులన్నీ పెండింగ్లో ఉండేవని ఈకూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక కేంద్రంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవడం ద్వారా రాష్ట్రానికి పెద్దఎత్తున నిధులను తెచ్చుకో గలుగుతున్నామని అన్నారు.ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అరకు, పాడేరులకు 550 కోట్ల రూ.ల కేంద్ర నిధులను మంజూరు చేయించారని ఆనిధులతో ఆనియోజకవర్గాల్లో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల కల్పనకు కృష్ జరుగుతోందన్నారు. వివిధ రకాల గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించే లక్ష్యంలో భాగంగా 6 ఐటిడిఏల పరిధిలో 6 ఒక్కొక్కటి కోటి రూ.ల వ్యంతో సంచార గిరి బజారులను ఏర్పాటు చేయడం జరుగుతోందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు.అదే విధంగా గిరిజన మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజల వైద్య సేవలకై ప్రతి గిరిజన అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక కంటెయినర్ ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు.65 రకాల మందులతో కూడిన ఈకంటెయినర్ ఆసుపత్రుల ద్వారా ఆసుపత్రులు అందుబాటులో లేని గిరిజన ప్రాంతాల్లో వీటి ద్వారా వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.


రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత:మంత్రి సంధ్యారాణి

రాష్ట్రంలో మహిళా శిశు సంమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని గత 10 నెలల్లో 1100 అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు.అదే విధంగా రాష్ట్రంలో 1100 అంగన్వాడీ కేంద్రాల్లో 53 కోట్ల రూ.లతో పౌష్టికాహారం,తాగునీరు,మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.నాణ్యమైన కోడిగ్రుడ్లు, చిక్కీలు,పాలు అందించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సాయంతో మినీ అంగన్ వాడీలను మెయిన్ అంగ్వాడీలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యకరమైన,పరిశుభ్రమైన వాతావరణాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు 9,246 మరుగుదొడ్లు మరియు 11,403 తాగునీటి సౌకర్యాల నిర్మాణాల కోసం 52.68 కోట్లు విడుదల చేయడమైందని తెలిపారు.422 అంగన్వాడి కార్యకర్తలు మరియు 1130 అంగన్వాడి ఆయాల పోస్టులు భర్తీ చేయడం జరిగిందని చెప్పారు.అంతేగాక గిరిజన గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు గిరిజన గర్భిణీ వసతి గృహాలను కూడా అందుబాటులోకి తెస్తున్నట్టు తెలిపారు.10.5 కోట్ల రూ.ల వ్యయంతో 35 బర్త్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.ఇప్పటికే మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రులను పున:ప్రారంభించడం జరిగిందన్నారు.వేధింపులకు గురయ్యే మహిళలకు పూర్తిగా అండగా నిలిచేందుకు జిల్లాకు ఒకటి వంతున 26 వన్ స్టాప్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చామని మంత్రి సంధ్యారాణి వివరించారు.

# ఏప్రిల్ 30 నుంచి మే 2వ తేదీ వరకు శ్రీ భగవద్ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి:



అన్నమాచార్య కళామందిరంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏప్రిల్ 30 నుంచి మే 2వ తేదీ వరకు శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ భగవద్ రామానుజాచార్యులపై సాహితీ సదస్సు, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఏప్రిల్ 30వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనాలతో శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం తిరుపతికి చెందిన ఆచార్య చక్రవర్తి రంగనాథన్ " శ్రీ రామానుజాచార్ల వైభవం" పై ఉపన్యసిస్తారు. తరువాత తిరుపతికి చెందిన శ్రీ కె. సరస్వతి ప్రసాద్ బృందం భక్తి సంగీత కార్యక్రమం జరుగనుంది. మే 1న సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన డా.కె.టి.వి.రాఘవన్ " శ్రీ రామానుజాచార్యులు - శ్రీ వైష్ణవతత్వం " పై ప్రసంగిస్తారు. తరువాత ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు శ్రీ వెంకటేశ్వర్లు హరికథ గానం చేస్తారు. మే 2న సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన శ్రీ కె.ఇ. లక్ష్మీనరసింహన్ " శ్రీ రామానుజాచార్యులు - తిరుమల కైంకర్యాలు " అనే అంశంపై ఉపన్యసిస్తారు. అనంతరం శ్రీమతి ఆర్. బుల్లెమ్మ బృందం భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించనున్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..
## పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



వేసవిలో వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. కలెక్టరేట్ లో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ముద్రించిన వడదెబ్బ తగిలితే తీసుకోవల్సిన జాగ్రత్తల పోస్టర్‌ను కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తలనొప్పి, అలసట, ఒళ్లునొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలన్నారు. సూర్య కిరణాలు శరీరంపై పడకుండా చూచుకోవాలని ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. ఎండల్లో బయట తిరగొద్దని, ఉదయం, సాయంత్రం మాత్రమే అత్యవసర పనులు చేసుకోవాలన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు ఇంటికే పరిమితం కావాలన్నారు. వడదెబ్బ తగిలిన వారిని నీడపట్టున చేర్చి దుస్తులను వదులుగా చేసి తడిగుడ్డతో ఒళ్లంతా తుడవాలని సూచించారు. గాలి, వెలుతురు బాగా తగిలేటట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ కో–ఆర్డినేటర్ డా. రాజీవ్, డిఇఓ యం. వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి పి. శారద, డిసిపివో డా. సూర్యచక్రవేణి, పలువురు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సారా కేసులో ముగ్గురికి రిమాండ్



ప్రజా భూమి, జీలుగుమిల్లి

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత , డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు ), ఏలూరు జిల్లా ఎస్ఈ ఏ .ఆవులయ్య ఆదేశాలు ప్రకారం జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో కుక్కునూరు మండలం లో పాత నాటు సారాయి కేసులలో పరారీ లో ఉన్న వింజరం గ్రామము నుండి బాసబోయిన సత్యవతి మరియు జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామానికి చెందిన సిరిబత్తుల రామారావు మరియు కొప్పుల గంగాధర గౌడ్ అను ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని , జంగారెడ్డిగూడెం కోర్టు నందు హాజరు పరచగా , మేజిస్ట్రేట్ వారు రిమాండ్ విధించారు.ఈ దాడులలో స్థానిక జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ ఎస్.ఐ.లు జి వెంకటలక్ష్మి,ఎస్ ఎన్ ఎస్ సుబ్రహ్మణ్యం సిబ్బంది పాల్గొన్నారు.అని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు తెలియజేశారు.

# ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు....
## - జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్.




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ప్రధాని పర్యటనకు పటిష్ట ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మే 2వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, పర్యటన విధులు నిర్వహించే రూట్ ఆఫీసర్లు, ల్కెజనింగ్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మే 2వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రానున్న దృష్ట్యా అందరి భాగస్వామ్యంతో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రధాన మంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్యాబినేట్ సబ్ కమీటి ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించి దశ దిశ నిర్ధేశిస్తున్నారన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రాజధాని లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో సభా వేదికకు జిల్లా నుండి బస్సు సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా రైతులు, పారిశ్రామిక వేత్తలు, విద్య వైద్య వివిధ రంగాలకు చెందిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకురావాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి బయలు దేరే బస్సులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నుండి సుమారు లక్ష మంది కార్యక్రమానికి హాజరు కానున్న నేపథ్యంలో త్రాగునీరు, ఆహారం, తదితర అవసరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణకు స్థానిక కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏర్పాట్ల సమన్వాయానికి ప్రత్యేక అధికారులకు భాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. అధికారలు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమిష్టి భాగస్వామ్యంతో గౌరవ ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు.జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ ప్రధాన మంత్రి పర్యటనకు జిల్లా నుండి చేసిన ఏర్పాట్లను మంత్రికి వివరించారు. జిల్లా నుంచి ప్రధాన కార్యక్రమ వేదికకు చేరుకునేందుకు ఉన్న మార్గాలు, వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేసిన బస్సులు, ప్రతి బస్సుకు ఏర్పాటు చేసిన ఇన్‌చార్జ్‌లు, ప్రజలకు కల్పించిన సౌకర్యాలు, వైద్య శిభిరాలు, తదితరల అంశాల మొబల్కెజేషన్ ప్రణాళికను ఇన్‌చార్జ్ మంత్రికి వివరించారు. సమన్వయ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ హెచ్. ఎం. ధ్యానచంద్ర, డిఆర్‌వో ఎం. లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డివో కె. చ్కెతన్య, తదితరులు ఉన్నారు.

# పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదు
## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా రామవరప్పాడు రింగ్, బెంజ్ సర్కిల్, నోవోటల్, కృష్ణలంక హైవే, విద్యాధరపురం ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని ఎప్పటికప్పుడు వ్యర్థాలను తీసివేయాలని నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి కార్యక్రమానికి పారిశుధ్య నిర్వహణకు ఇతర మున్సిపాలిటీ నుండి కార్మికులకు వసతి లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ సృజనని ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ కమిషనర్ హెలెన్, సానిటరీ సూపర్వైజర్ శివరాం, సిబ్బంది పాల్గొన్నారు.




# భారీగా గంజాయి పట్టివేత

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు





అక్రమ మత్తు పదార్థాల రవాణాకు గట్టి దెబ్బగా, ఈగల్ టీమ్ (యాంటీ గంజాయి యూనిట్) ఐజీ మరియు ఎస్పీ ఆధ్వర్యంలో, ఏలూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ (ఐపీఎస్)ల పర్యవేక్షణలో ఒక ముఖ్యమైన సంయుక్త ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమాచారం జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. కృష్ణ బాబు అందించిన విశ్వసనీయ ఇంటెలిజెన్స్ ఆధారంగా, స్థానిక పోలీసులతో కలిసి ఈగల్ టీమ్ కలిసి అంశాలను సమన్వయంగా అమలు చేసింది. 2025 ఏప్రిల్ 29వ తేదీ ఉదయం 6:30 గంటల సమయంలో జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ జబీర్ మరియు ఈగల్ టీమ్‌కు చెందిన ఆర్ఎస్ఐ నేతృత్వంలో, NH-516లో దేవరపల్లి నుండి తల్లాడ వైపుగా వెళ్లే మార్గంలోని మార్కెట్ యార్డు చెక్ పోస్టు వద్ద అనుమానాస్పదమైన రెండు వాహనాలను ఆపి తనిఖీ చేశారు.

ఈ తనిఖీలో గంజాయి అక్రమ రవాణాలో పాల్గొన్న ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు:

మనం చంద్రదొర ఏ దొరబాబు (కాకినాడ జిల్లా)
సరఫరాదారుఈపు ధనరాజ్ (అనకాపల్లి జిల్లా)
సరఫరాదారు నాయుడు రాజా (కాకినాడ జిల్లా)
రవాణాదారుడు బొంతు దుర్గా సతీష్ (కాకినాడ జిల్లా)
రవాణాదారుడు కుడితి చిన్ని (కాకినాడ జిల్లా)
రవాణాదారుడు వీరు గంజాయిని టాటా యోధ వాన్ (AP39 VB 2612) మరియు మారుతి స్విఫ్ట్ డిజైర్ కార్ (AP39 DU 3815) లలో అక్రమంగా రవాణా చేస్తున్నారు.

పట్టుబడిన సొత్తు:మొత్తం 394.795 కిలోల గంజాయి – 189 ప్యాకెట్లు, 12 ప్లాస్టిక్ బస్తాలలోరవాణా కోసం ఉపయోగించిన రెండు వాహనాలు
నాలుగు మొబైల్ ఫోన్లుఈ ఘటనపై జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌లో Cr. No. 161/2025, U/S 8(c) r/w 20(b)(ii)(C) NDPS చట్టం కింద కేసు నమోదు చేయబడింది. నిందితులను రిమాండ్కు పంపను న్నారు. పట్టుబడిన గంజాయి సుమారు రూ. 39,47,950/– విలువచేసేంతగా అంచనా వేయ బడింది. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి ఇతర నిందితులు ు సరఫరాదారు, రవాణాదారు, కొనుగోలుదారులను త్వరలో అరెస్ట్ చేసే అవకాశముంది.

ప్రశంసలు:ఈ ఆపరేషన్‌ను కచ్చితంగా అమలు చేసిన జంగారెడ్డిగూడెం సీఐ వి. కృష్ణ బాబు మరియు ఎస్ఐ ఎస్కె. జబీర్లను, ఈ క్రింది సిబ్బంది సహకారంతో ఈగల్ మరియు ఏలూరు జిల్లా ఎస్పీ వారు ప్రశంసించారు:ఈగల్ టీమ్) ఎన్.వి. సంపత్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ ఎన్. ఉమా మహేశ్వర రావుకాని స్టేబుళ్లు ఎన్. రమేష్ మరియు బి. రాజశేఖర్ఈ పోలీసు సిబ్బంది అంకితభావంతో పనిచేసిన సిబ్బందిని అభినందించిన ఐ.జి ఈ కార్యక్రమంలో ఐజీ మాట్లాడుతూ ఎన్డిపిఎస్ యాక్ట్ 5ప్రకారం గంజాయి గానీ ఇతర మత్తు పదార్థాలు గానీ సాగుచేసిన అమ్మినటువంటి వ్యక్తుల యొక్క ఆస్తులను స్వాధీనం చేసుకునేటటువంటి చట్టం ఉన్నట్లు, ఆపరేషన్ గరుడ ద్వారా మందులు షాపులలో తనిఖీలు నిర్వహించి 165 మందుల షాపులపై కేసులను నమోదు చేసినట్లు ఏలూరు జిల్లాలో ఐదు షాపులపై కేసులు నమోదు చేసినట్లు, కొన్ని మందులను మందులు షాపులలో డాక్టర్ల యొక్క ప్రశ్నలు లేనిదే ప్రజలకు అమరాదని అలా అమ్మిన యెడల వారిపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకొనబడతాయని, రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలలో ఈగల్ ప్లస్ అనే టీం ను తయారు చేస్తున్నట్లు, వారు మత్తు పదార్థాలు వలన కలిగే అనర్థాలను గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారని, ఎవరైనా గంజాయి స్మగ్లర్ల యొక్క ఆస్తులను కొనుగోలు చేసిన ఎడల అటువంటి ఆస్తులను కూడా స్వాధీనం చేసుకునేటటు వంటి చట్టం ఉన్నట్లు ప్రతి ఒక్కరూ గమనించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి సమూల నిర్మూలన కొరకు అనేక రకాలైనటువంటి చర్యలు తీసుకుంటు న్నట్లు, గంజాయి పండే ప్రాంతాలలో ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపిస్తూ వారిలో పరివర్తన తీసుకొచ్చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు మన రాష్ట్రానికి ఎక్కువగా ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయి రవాణా అవుతున్న విషయంపై త్వరలో ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయ మీటింగ్ ను నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఈగల్ ఐ.జి తెలిపారు.

# జాతీయ రహదారుల భూసేకరణ నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి:

**భూములు అందించిన వారికి వెంటనే పరిహారం అందించి, భూములు స్వాధీనం చేసుకుని పనులు ప్రారంభించాలి : అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం**

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి




జిల్లాలో జాతీయ రహదారి భూసేకరణ పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసి, భూ యజమానులకు వెంటనే పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో సోమవారం జిల్లాలో 365 బిజి (గ్రీన్ ఫీల్డ్ హైవే), 165 జాతీయ రహదారుల నిర్మాణ, భూసేకరణ అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జాతీయ రహదారులకు భూములు అందించిన వారికి వెంటనే పరిహారం అందించి, భూములు స్వాధీనం చేసుకుని రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఖమ్మం నుండి దేవరపల్లి 365 బిజి (గ్రీన్ ఫీల్డ్ హైవే) నకు సంబంధించి భూసేకరణ ద్వారా సేకరించిన భూములలో కొందరు రైతులకు చెల్లించినవలసిన పరిహారాన్ని వెంటనే చెల్లించి భూములను స్వాధీనం చేసుకొని, రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. నిర్మాణంలో భాగంగా హెచ్ టి విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పామర్రు–దిగమర్రు 165 జాతీయ రహదారి నిర్మాణంలో కైకలూరు మండలం గోనేపాడు, తదితర గ్రామాలలో భూసేకరణ పనులను సంబంధిత రైతులతో మాట్లాడి పూర్తి చేయాలన్నారు. జీలుగుమిల్లి– పట్టిసీమ వరకు నిర్మించే 365 బిబి జాతీయ రహదారికి సంబంధించి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రహదారి భవనాల శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, తహసీల్దార్లు చల్లన్న దొర , స్లీవ్ జోజి, కలెక్టరేట్ జాతీయ రహదారుల భూసేకరణ విభాగం అధికారి పోతురాజు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, రహదారులు, భవనాల శాఖ అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్రమోడి పర్యటనను విజయవంతం చేద్దాం: రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పిలుపు

**మే 2న రూ.లక్ష కోట్ల పనులకు పీఎం నరేంద్రమోడి శంకుస్థాపన**
**ప్రధాని సభకు మైలవరం నుంచి పెద్ద ఎత్తున తరలిరండి...**
**నియోజక వర్గ వాసులకు మంత్రి సవిత పిలుపు**
**మోడి రాక ఏపీకి పండగ : ఎంపీ కేశినేని చిన్ని**
**వసంతకృష్ణ ప్రసాద్ తో తనకెటువంటి విభేధాల్లేవ్...**
**'సాక్షి'వి ఎర్రి రాతలు : ఎంపీ చిన్ని ఆగ్రహం**
**అమరావతితోనే మైలవరం అభివృద్ధి : ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్**
**ఇబ్రహీంపట్నంలో మైలవరం కూటమి నాయకుల సమన్వయం సమావేశం**

ప్రజాభుమి ప్రతినిధి,ఇబ్రహీంపట్నం



ప్రధానమంత్రి నరేంద్రమోడి పర్యటనను విజయవంతం చేద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో కూటమి నాయకులతో మంగళవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, అయితాబత్తుల ఆనందరావుతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మే రెండో తేదీన లక్ష కోట్ల రూపాయలతో చేపట్టనున్న అమరావతి రాజధాని పనులకు ప్రధాన మంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోడికి ఘన స్వాగత పలుకుదామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. మైలవరం నియోజక వర్గంలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ప్రధాని పర్యటనను విజయం చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఏపీ అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడి అండదండలు అందిస్తున్నారన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం అమరావతి రాజధాని అని అన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారమందిస్తోందన్నారు. 2014 రాష్ట్ర విభజన తరవాత ఏపీ రాజధాని లేకుండా అయిపోయిందన్నారు. అమరావతి ప్రాంత రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా 34 వేల ఎకరాలు రాజధాని కోసం ఇచ్చారని, వారి త్యాగం మరువలేనిదని ధన్యవాదాలు తెలిపారు. ఆనాడు అమరావతి నిర్మాణానికి అసెంబ్లీ సాక్షిగా అంగీకరించిన జగన్... తరవాత పనులను అడ్డుకున్నారన్నారు. జగన్ అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించాడన్నారు. ఆయన అసమర్థ పాలనతో విసిగివేశారని ప్రజలు...సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి జై కొట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడి సహకారంతో రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఏపీపై ప్రధాని నరేంద్రమోడి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఆయన సహకారంతో అమరావతి రాజధాని పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ఈ నెల రెండో తేదీన అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభానికి పీఎం నరేంద్రమోడి రాష్ట్రానికి వస్తున్నారన్నారు. ఆయనకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలకాలన్నారు. ఇందుకోసం మైలవరం నియోజక వర్గం నుంచి అధిక సంఖ్యలో కూటమి నాయకులు, ప్రజలు తరలిరావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**ప్రధాని నరేంద్రమోడి రాక మనకో పండగ.... : ఎంపీ కేశినేని చిన్ని**

అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధాని నరేంద్రమోడి రాక ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పండగలాంటిదని ఎంపీ కేశినేని చిన్ని అన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తోందన్నారు. పోలవరం, రాజధాని అమరావతి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, విశాఖ పరిశ్రమకు ఆర్థిక సాయం, రైల్వే జోన్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులకు పీఎం నరేంద్రమోడి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. అమరావతి అభివృద్ధి చెందితే, మైలవరం నియోజక వర్గానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఏపీకి ఎంతో మేలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీకి మైలవరం పెట్టనికోటన్నారు. నియోజక వర్గం నుంచి మోడి పర్యటనకు 25 వేల మంది తరలిరావడం ఖాయమని ఎంపీ తెలిపారు.

**టీడీపీలో గ్రూపుల్లేవ్...**

తనకు, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు మధ్య వివాదం ఉందని సాక్షి పత్రికల్లో ఎర్రి రాతలు రాస్తున్నారని ఎంపీ కేశినేని చిన్ని మండిపడ్డారు. తమ మధ్య ఎటువంటి గ్రూపుల్లేవని, ఏ నిర్ణయమైనా కలిసే తీసుకుంటామని స్పష్టంచేశారు. అమరావతి పనులు అడ్డుకోడానికి వైసీపీ సైకోలు కుట్రలు పన్నుతున్నారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా అడ్డుకోడానికి ప్రయత్నిస్తున్నారని ఎంపీ చిన్ని మండిపడ్డారు.

**వైసీపీతో పెను ప్రమాదం : ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**

రాజధాని అభివృద్ధితోనే మైలవరం కూడా ప్రగతిపథం దూసుకుపోతుందని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్డు, గ్రీన్ ఫీల్డ్ హై వే వంటి ఎన్నో అభివృద్ధి నియోజక వర్గంలో చురుగ్గా సాగుతున్నాయన్నారు. మైలవరంలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. సాక్షిలో వచ్చే తప్పుడు వార్తలు నిజమని నమ్మి వైసీపీ నాయకులు ఎప్పుడూ మైకంలో ఉంటారని ఎద్దేవా చేశారు. వైసీపీలో ఉన్నప్పుడు కూడా ఆ పత్రికను తానెప్పుడూ చూడలేదని, చదవలేదని తెలిపారు. పొరపాటున సాక్షి చదివితే మైండ్ డిస్టర్బ్ అవుద్దన్నారు. నియోజక వర్గంలో వైసీపీ పేరే వినిపించకూడదని, ఇందుకోసం కూటమి నాయకులంతా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. వైసీపీ అనే విషపు మొక్క మొలిస్తే....మైలవరానికి పెనుశాపంగా మారుతుందని హెచ్చరించారు. రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడికి ఘన స్వాగతం పలుకడానికి మైలవరం నుంచి కుటుంబ సభ్యులతో కలిసి తరలిరావాలని నియోజక వర్గ వాసులకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. మరో సమన్వయ కర్త ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కూడా ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి సవితను ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఎన్టీవిగ్రహానికి మంత్రి సవిత, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# మృత్యుకారులకు 5 కోట్ల 55లక్షల చెక్కు అందజేసిన యనమలదివ్య

ప్రజాభూమి తుని




గంగపుత్రుల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. తొండంగి మండలం దానవాయపేట్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యనమల దివ్య, సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి చేపల వేట నిషేధ భృతి కింద తొండంగి మండలంలోని మత్స్య కారులకు 5 కోట్ల 55లక్షల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాలర్ల వెతలపై తాను అసెంబ్లీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించారని,చేపల వేట నిషేధ భృతి మంజూరు చేసారని హర్షం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కు యనమల దివ్య కృతజ్ఞతలు తెలిపారు తొండంగి మండలం టీడీపీ అధ్యక్షులు చొక్కా అప్పారావు, కాకినాడ పార్లమెంట్ టీడీపీ మత్స్యకార్ల అధ్యక్షులు కోడా వెంకటరమణ, కొయ్య శ్రీనుబాబు, మాజీ జడ్పీటీసి చొక్కా కాసిరావు, చొక్కా బుల్లాబ్బాయి, ఒంటిమావిడి సర్పంచ్ అంగులూరి సుధాకర్, %+వీ% పేట సర్పంచ్ శ్రీను,సూరడా రాంబాబు,గంటా లక్ష్మణ్, బడే మంగ,చొక్కా జగన్నాధం, యజ్జల రమణ, కోడా అప్పలరాజు, చొక్కా మణికుమార్, యనమల లక్ష్మణ్, పక్కుర్తి వంశీకృష్ణ నెమల నాగు, రాజన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన పుస్తకాల పరిశీలన

ప్రజా భూమి జగ్గంపేట



వచ్చే విద్యా సంవత్సరంలో జగ్గంపేట మండలం నందు ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించు చున్న విద్యార్థులకు అందచేయు నోట్ పుస్తకాలు పాఠ్య పుస్తకములు బ్యాగ్స్ యూనిఫామ్స్ షూస్ బెల్ట్స్ తదితర సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ ను ఈరోజు జిల్లా ఇంచార్జ్ సిహెచ్ భాస్కరరావు, జిల్లా సీఎంఓ చామంతి నాగేశ్వరావు సందర్శించి నూతన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల నాణ్యత , భద్రతా ఏర్పాట్లు పరిశీలించిరి అనంతరం మండల విద్యాశాఖ అధికార్లు మరియు మండల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాల తెరిచిన మొదటి రోజునే విద్యార్థులందరికీ సర్వేపల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించిరిఈ విద్యా సంవత్సరం మండలం సంబంధించి 5842 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ కిట్లను అందజేయనున్నారు..

# విద్యార్థులకు విజ్ఞానం భరితంగా వేసవి తరగతులు...
## ఉపాధ్యాయులు తూము రౌతు శ్రీనివాసరావు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రాష్ట్ర పౌర గ్రంధాలయశాఖ సంచాలకులు ఎ.కృష్ణ మోహన్ ఆదేశముల తో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రెండవ రోజు ఏలేశ్వరం పట్టణంలోని స్థానిక దిబ్బలపాలెం వీధిలోని ఉప గ్రంథాలయం లో వేసవి ఙ్ఞిన తరగతులకు ఉపాధ్యాయులు తూమురౌతు శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జనరల్ క్లాసెస్ ల లో భాగం గా పార్ట్స్ ఆఫ్ బాడీస్ గురించి విద్యార్థిని విద్యార్థులకు విపులంగా వివరించారు. విజ్ఞానాన్ని సముపార్జిం చుకునేందుకు వేసవి విజ్ఞాన తరగతులు ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరొక ఉపాధ్యాయులు త్రిమూర్తులు ఈ వేసవి ఙ్ఞిన తరగతులను విరివిగా ఉపయోగించుకోవాలి కోరారు. ఈ వేసవి విజ్ఞాన తరగతులకు హాజరైన 36 మంది విద్యార్థిని,విద్యార్థులకు తృతీయ శ్రేణి గ్రంథ పాలకులు కవికొండల సత్యనారాయణ పలువురు పాఠకులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరికీ కిట్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి గండేపల్లి .



సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా 2025-26 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఇవ్వనున్న కిట్లను జిల్లా ఇంచార్జ్ సిహెచ్ భాస్కరరావు,జిల్లా సీఎంఓ చామంతి నాగేశ్వరావులు మల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భనలో భాగంగా పాఠశాలకు చేరుకున్న పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలను స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కె హెచ్ నాయక్ మండల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాల తెరిచిన మొదటి రోజు ని విద్యార్థులందరికీ కిట్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కిట్ల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించి ఏవైనా లోపాలున్నట్లయితే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.. ఈ విద్యా సంవత్సరం గండేపల్లి మండలం సంబంధించి 3,359 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ కిట్లను అందజేయనున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం,ఆర్థికాభివృద్ధి

ప్రజా భూమి గండేపల్లి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ జడ్ బిఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయం సాగు విధానాన్ని అందరూ ఆచరించాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సులో పాల్గొని రైతన్నలను చైతన్యపరిచారు. పంటలకు రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వినియోగించడం వల్ల నేలతల్లిని నిర్జీవం చేస్తున్నామని, భూమిలో ఉండి పంటకు ఉపయోగపడే వానపాములు,అనేక రకాల మిత్ర జీవులు చనిపోవడం వల్ల నేల సహజ జీవం కోల్పోతుందన్నారు.రసాయనిక ఎరువులు పురుగు మందులతో పండించే పంటల వలన అందరికీ అనేక రకాల రోగాలు రావడం వ్యాధి నయం కోసం హాస్పటల్లో చేరి అప్పులు పాలవడం ప్రతి కుటుంబాల్లోనూ జరుగుతుందని భూమిని బలోపేతం చేయడానికి పంట దిగుబడి పెంచడానికి రసాయనిక ఎరువులు తగ్గించి, ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఇచ్చే పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు చల్లడం ద్వారా 40నుండి50 రోజుల్లోనే భూమికి మంచి బలం ఆరోగ్యం చేకూర్చే సహజసిద్ధమైన ప్రకృతి ఎరువు తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవడం జరుగుతుందని, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం పంటలకు వాడటం తద్వారా ఆరోగ్యకరమైన పంట పండించడానికి అవకాశం ఉంటుందని పాటంశెట్టి సూర్యచంద్ర రైతన్నలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని సూర్యచంద్ర అభినందించారు.




# నాణ్యత లేని రోడ్లు వేస్తున్నారు : గ్రామస్తులు రైతులు ఆరోపణ

ప్రజాభూమి గండేపల్లి.

గత పది సంవత్సరాలుగా మా గ్రామానికి రోడ్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న తరుణంలో కూటమి ప్రభుత్వం లో ఎట్టకేలకు సుమారు నాలుగు కోట్ల రూపాయలతో రోడ్లు శాంక్షన్ అయింది. అయితే ఈ రోడ్డు నాణ్యత లేకుండా వేస్తున్నారని ఉప్పలపాడు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు మరియు రైతులు మేడి బోయిన శ్రీను, సత్తి సోమరాజు, అంకం ఓం కృష్ణ, తోరాటి వెంకన్న, తిరణాల భద్రాచలం, లక్కాకుల తాతబ్బాయి లు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మా గ్రామం నుండి ఇటు జాతీయ రహదారి, అటు ఏజెన్సీకి వెళ్లే దారి రాజపూడి వరకు సుమారు 7:30 కిలోమీటర్ల మేర ప్రధానమంత్రి సడక్ యోజన కింద సుమారు నాలుగు కోట్ల రూపాయలతో రోడ్డు వేయడం ప్రారంభించారు.



అయితే ఆ రోడ్డు ప్రారంభం నుంచి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వేస్తున్నారని ఈ విషయంపై కలెక్టర్ కి, అధికారులకు మరియు గ్రీవెన్స్ లో పిటిషన్ పెట్టడం జరిగిందని అయితే అధికారులు తూతూ మంత్రంగా వచ్చి రోడ్డును పరిశీలించి వెళ్లిపోయారని తెలిపారు. మంగళవారం గ్రామానికి చెందిన కొంతమంది రైతులు గ్రామస్తులు కలిపి స్థానిక విలేకరుల సమక్షంలో పరిశీలించడం జరిగింది అయితే ఈ పరిశీలనలో తారు రోడ్డు పెచ్చులు పెచ్చులుగా ఊడిపోతుందని తీసి చూపించారు. తారు అయితే అసలు కనిపించకుండా రోడ్డు వేస్తున్నారని,రోడ్డుకు ఇరువైపులా కనీసం ఎర్త్ వర్కు కూడా చేయకుండా రోడ్డు వేయటం చాలా దారుణమని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డును వెంటనే పరిశీలించి తగు న్యాయం చేయాలని మా గ్రామానికి శాశ్వతంగా పటిష్టంగా రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థల పరిశీలన చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట గ్రామంలో కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడ) ఆధ్వర్యంలో జగ్గంపేట కోనేటి వద్ద నుండి గోకవరం రోడ్డులోని డిగ్రీ కాలేజీ వరకు మెయిన్ రోడ్డుకు సెంట్రల్ లైటింగ్, సచివాలయం 2 ఎదురుగా వ్యాయామశాల, జగ్గంపేట శివారు కోనేటి చెరువును చిన్నపిల్లల ఆట స్థలం గాను, వాకింగ్ ట్రాక్ గాను అభివృద్ధి చేయడానికి మంగళవారం కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రామారావు తో కలిసి కాకినాడ జిల్లా టిడిపి



అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ స్థల పరిశీలన చేసి ప్రపోజల్స్ పంపించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జీను



మణిబాబు, దేవరపల్లి మూర్తి, నీలం శ్రీను, బోదిరెడ్ల సుబ్బారావు, మారిశెట్టి రాధా, రాయి సాయి, మండపాక అప్పన్న దొర, కోడూరి రమేష్, బొడ్డేటి సుమన్, పుర్రె వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో క్యాంటీన్ ఏర్పాటు

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. గత సార్వత్రిక ఎన్నికలు అనంతరం పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తిగా తీసుకుని తుమ్మలపల్లి రమేష్ నిర్విరామంగా జగ్గంపేటలో ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ జనసేన నాయకులు ఈరోజు అన్నదానాన్ని ప్రారంభించి పేదలకు వడ్డించారు అనంతరం జనసేన నాయకులు మాట్లడుతూ ఆకలి అన్నవారికి లేదు అనకుండా అన్నం పెట్టిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ గారు అనేక కార్యక్రమాలు నిర్వహించారని వారిని మా



నాయకుడు తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల అనంతరం నుండి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో రమేష్ తన సొంత నిధులతో ఈ కాంటీన్ నిర్వహిస్తున్నారని , నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటకు సదూర ప్రాంతాల నుంచి ప్రజలు పలు అవసరాల నిమిత్తం వస్తుంటారని అలాంటి వారు భోజనం కోసం ఇబ్బంది పడకూడదని రమేష్ ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, టాటా శ్రీను,ఉలిసి ఐ రాజు, సత్తి సోమరాజు, సూరపరెడ్డి నరేష్, రాజనాల శ్రీను,డ్రిల్ మాస్టర్, శ్రీమన్నారాయణ,పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జ్యోతుల నవీన్ కు ఆహ్వానం

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గోకవరం మండలం తంటికొండ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూకు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కు ఆహ్వాన పత్రం అందజేసి ఆహ్వానించిన దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, ఆలయ కార్య నిర్వహణ అధికారి వడ్డాది సత్యనారాయణ. ముందుగా ఎమ్మెల్యే నెహ్రును, నవీన్ లను వేద పండితుల ఆశీర్వాదంతో ఘనంగా సత్కరించి ఆహ్వాన పత్రం, వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం అందించి వేద ఆశీర్వాదం ఇచ్చారు. ఈ సందర్భంగా అచ్చన్న దొర మాట్లాడుతూ మే 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా తంటీ కొండ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ



కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యేను, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. శ్రీవారి స్వయంభు పాదం వద్ద ఏడు శనివారాలు నిజపాద సేవ చేసుకున్న వారికి తలచిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం పొందుతున్నారని కావున యావన్మంది భక్తులు ఈ కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరూ నిజపాద పూజ నిర్వహించుకోవాలని అచ్చన్న దొర అన్నారు. ఈ కార్యక్రమంలో నాగం వెంకటపతి, చింతల నాగేశ్వరరావు, తిరుమలాయపాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, సప్పిడి పెంటరాజు, నారా రామయ్య, ఆలయ అర్చకులు బృందావనం పణిశర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవరంలో భూ రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన పెద్దాపురం ఆర్డిఓ కె శ్రీ రమణి.

.ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో భూ రీ సర్వే ప్రక్రియను పెద్దాపురం ఆర్డీవో. కె శ్రీ రమణి మంగళవారం పరిశీలించారు. మొత్తం 11 టీముల పని విధానాన్ని స్థానిక ఎమ్మార్వో ను అడిగి తెలుసుకున్నారు. విలేజ్ బౌండ్రి సరిహద్దులు, 11 బ్లాక్ ల సరిహద్దు పాయింట్ల వివరాలు ఆమె పరిశీలించారు.
సర్వే జరిగే ప్రదేశాలలో ప్రభుత్వ భూములను గుర్తించే దిశలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ డీ ఓ రమణి సూచించారు. ఎస్ పి ఓ ఎల్ ఆర్. ను కూడా ఆమె




పరిశీలించారు. రెవిన్యూ అధికారులు అందరూ రైతులకు అందుబాటులో ఉంటూ రీ సర్వే పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎమ్మార్వో కుశరాజు, రీ సర్వే డిటి సంధ్య, ఆర్ ఐ పొన్నాలు, వీఆర్వోలు మణికంఠ, అప్పారావు, శ్రీను, సత్యరావు, రమణ, సర్వేయర్లు సత్యనారాయణ, దుర్గాప్రసాద్, తదితరరెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# గత రెండు రోజులుగా ఏలేశ్వరం పరిసర ప్రాంతాల్లో గాలివానలు.

## ఉదయం నుండి సాయంత్రం వరకు విపరీతమైన ఎండ
## సాయంత్రం నుంచి గాలి దుమారం అనంతరం భారీ వర్షం.
## హడలిపోతున్న ప్రజానీకం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

మండల కేంద్రమైన ఏలేశ్వరంలో గద రెండు రోజులుగా భారీ వర్షాలతో పాటు గాలితోమారం రేపి ప్రజలను హడలెత్తిస్తున్నాయి. పగలంతా విపరీతమైన ఎండకు ప్రజలు అల్లాడిపోతున్నారు. అలాగే సాయంత్రం నుంచి విపరీతమైన గాలి వానలతో ఏలేశ్వరం మండలం అంతా వ్యాపించడంతో ప్రజలు భయం కనిపిస్తులవుతున్నారు. సోమవారం సాయంత్రం కురిసిన గాలి వానకు మండలంలో పలు గ్రామాలలో కరెంటు పోల్స్ విరిగిపోయాయి అంతేగాక పలుచోట్ల వృక్షాలు కూలడంతో అర్ధరాత్రి ఒంటిగంట దాటిన తర్వాతనే మండలంలో విద్యుత్ని పునరుద్ధరించారు. అలాగే మంగళవారం సాయంత్రం కూడా మండలంలో విపరీతమైన గాలి వానతో మండల ప్రజలు వణికిపోయారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల



వరకు విపరీతమైన వేడితో కాచిన ఎండ హఠాత్తుగా వాతావరణం లో మార్పు వచ్చి గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి ఈ పరిస్థితుల్లో మండలంలో పలుచోట్ల తిరిగి విద్యుత్ స్తంభాలు విరిగిపోయి లేక పడిపోయి విద్యుత్ కి తీవ్ర అంతరాయం ఏర్పడింది విద్యుత్ శాఖ అధికారులు రాత్రి పగలు అనక కష్టపడుతున్న అదే పరిస్థితి ఏర్పడడంతో మండల ప్రజలు కటిక చీకట్లో బిట్టు బిక్కుమంటూ జీవనం గడుపుతున్నారు. మండలంలో ఈదురు గాలులు భారీ వర్షంతో మామిడి తోటలు అరటి తోటలు చెరుకు వంటి పలసయానికి తీవ్ర నష్టం ఏర్పడింది. మండలంలో ఉద్యానవన అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పండించిన పంటకు జరిగిన నష్టాన్ని పర్యవేక్షించి అంచనాలను తయారుచేసి ప్రభుత్వానికి పంపి రైతులను ఆదుకోవాలని మండల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిట్టబ్బాయికి ఘన నివాళులర్పించిన వైసిపి శ్రేణులు

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం మాజీ ఎమ్మెల్యే వైసిపి పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు దివంగత కుడిపూడి చిట్టె బ్బాయి నాలుగో వర్ధంతి కార్యక్రమం మంగళవారం హై స్కూల్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. అనంతరం గడియార స్తంభం సెంటర్ లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన కుటుంబ సభ్యులు ర్యాలీగా వచ్చి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైసీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అన్ని వర్గాల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి చిట్టబ్బాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు వైసిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు మాజీ శాసన సభ్యురాలు పాముల రాజేశ్వరి దేవి రెడ్డి సత్య నాగేంద్ర మణి చిట్టబ్బాయి కుమారుడు భరత్ భూషణ్ కోడలు శైలజ వైసిపి నాయకులు పీకే రావు కుడిపూడి భాగ్యలక్ష్మి నల్ల విష్ణు ఒంటెద్దు వెంకన్న నాయుడు మోటూరి సత్యం కాపు.కుంచె రమణారావు. ఇళ్ల శేషారావు పందిరి శ్రీహరి కడిమి చిన్నవరాజు పితాని బాలకృష్ణ గుత్తుల చిరంజీవి. కేత భాను తేజ కర్రీ రాఘవులు గుత్తుల రాజు మట్టపర్తి మీరా సాహెబ్ శెట్టి విత్తనాల శేఖర్ వాసంశెట్టి పెదబాబు కాంద్రేకుల గోపి మట్టపర్తి సత్యమోహన్ రాయుడు షణ్ముఖ చింత రామకృష్ణ జక్కంపూడి కిరణ్ కోడూరి దుర్గాప్రసాద్ పందిరి సుబ్బరాజు పుత్రేవు చందు పోలమూరి ప్రవీణ్ నూలు రమేష్ కోరుమిల్లి అనంత్ విత్తనాల మూర్తి కముజు రమణ దొమ్మేటి జయరాం పాల్గొన్నారు

## జిల్లా వైసిపి అధికార ప్రతినిధి సూదాగణపతిని అభినందించిన పార్టీ శ్రేణులు

ప్రజాభూమి అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన సుదా గణపతినిఆపార్టీ నాయుకులు మంగళ వారం కలసిశుభాకాంక్షలు తెలియ జేసారు. ఈసందర్భంగా శాలువాకప్పి సత్కరిచారు. ఉప్పలగుప్తం సర్పంచ్ మరియు సర్పంచ్ ల సమైక్య మండల అధ్యక్షులు కడిమి చిన్నవరాజు, సీనియర్ నాయకులు జున్నూరి వెంకటేశ్వరరావు కుంచే వెంకట రమణ వంగా గిరిజాకుమారి పోలిమాటి రామకృష్ణ తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు

## పాలపర్తికి డాక్టరేట్ ప్రదానంతో హర్షం ఘన సత్కారం

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బోటనీ విభాగం నందు బోటనీ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న శారా పాలపర్తి కి ఆంధ్ర విశ్వవిద్యాలయం బోటనీ విభాగం నుంచి డాక్టరేట్ ను ప్రకటించడం పట్ల కళాశాల సిబ్బంది అధ్యాపక బృందం హర్షణ వ్యక్తం చేశారు. ఈ మేరకు విషయాన్ని మంగళవారం ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ వై.పద్మజ ,హిందీ, తెలుగు విభాగాధ్యక్షులు, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ ఎన్వి రమణ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాలపర్తిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రీన్ సింథసిస్ క్యారక్టైజేషన్ ఆఫ్ నానో పార్టికల్స్ ఇన్ తెస్పిసియ పాపుల్నియా" అనే అంశంపై ఆంధ్రవిశ్వవిద్యాలయం బోటనీ ప్రొఫెసర్ బి. సుజాత పర్యవేక్షణలో పరిశోధన చేసినట్లు పేర్కొన్నారు.

## మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు కారణం
### గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్

ప్రజాభూమి, కాజులూరు.



మానవతప్పిదాల వలనే రోడ్డు ప్రమా వల్లదాలు ఎక్కువగా జరుగుతు న్నాయని గొల్లపాలెం పోలీస్టేషన్ ఎస్సై ఎం. మోహన్ కుమార్ అన్నారు. కాకినాడ -కోటిపల్లి రహదారిపై గొల్లపాలెంలోని కాజులూరు జంక్షన్ వద్ద ఆయన స్టేషన్ సిబ్బందితో నాకాబంది నిర్వహించి వాహనాలకు నెంబరు ప్లేట్లు సక్రమంగా లేనివారికి, రికార్డులు సరిగా లేనివారిపైనా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపైనా కేసులు నమోదుచేసారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మాట్లాడుతూ వాహనాలు నడిపై సమయంలో నిబందనలు సక్రమంగా పాటించికపోవటం వలన వాహనాలను నడిపేవారికే కాకుండా రోడ్డుపై వెళ్ళేవారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ప్రయానికులు రోడ్డుపై వెళ్ళే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఎస్సై మోహన్ కుమార్ వివరించారు.

## విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న విద్యా "కిరణా"లు

- పేద విద్యార్థుల కోసం విద్యా శిక్షణ అభినందనీయం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- విన్నర్స్ అకాడమీ ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ సందర్శన

ప్రజా భూమి రాజమహేంద్రవరం :




పేద విద్యార్థులను ఆదుకునేందుకు ఉన్నతమైన భావాలు, ఉన్నత స్థాయిలో ఉన్న వారు ముందుకు రావాల్సిన అవసరం ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో నిర్వహిస్తున్న విన్నర్స్ అకాడమీ ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ను మంగళవారం ఆయన సందర్శించి పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు అందచేశారు. అనంతరం ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ తీసుకుంటున్న సుమారు 150 మంది పిల్లల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విన్నర్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ బత్తుల కిరణ్ బాబు చేస్తున్న సేవలను అభినందించారు. ఎన్నో కష్టాలు అనుభవించి ప్రస్తుతం ఒక ఉన్నత స్థానంలో ఉన్న బత్తుల కిరణ్‌కు పేద విద్యార్థులు పడే ఇబ్బందులు తెలుసుకనుకే తన సొంత ఖర్చులతో పేద విద్యార్థుల కోసం పాలిటెక్నిక్ కోచింగ్ ఇస్తున్నారని తెలిపారు. కాగా ప్రభుత్వం విద్యార్థుల కోసం ఈ ఏడాది నుంచి నాణ్యమైన యూనిఫామ్... షూ అందజేస్తుందని, వాటికి తమ కూటమి ప్రభుత్వం, మంత్రి లోకేష్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కిట్టుగా నామకరణం చేయడం శుభసూచకమన్నారు. అదే విధంగా మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం సంతోషమన్నారు. దానిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రాజ మండ్రిని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గా మారుస్తున్నామని, 30వేల ఎస్ఎఫ్టీతో టిసిఎస్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ త్వరలోనే ప్రారంభించబోతున్నామని తెలిపారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడాలి అంటే కష్టపడి చదువుకోవాలని ఆయన తెలిపారు. ఈనెల 30వ తారీ కు జరగబోతున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలు అందరూ జాగ్రత్తగా రాసి మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈ అవ కాశం చక్కగా వినియోగించుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా బత్తుల కిరణ్ బాబు చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో విన్నర్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ బత్తుల కిరణ్ బాబు, క్రెడాయ్ సెక్రటరీ చల్లా బాలమురళి, చింతపల్లి నాని పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

### కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ప్రతి కుటుంబంలో స్థానికంగా కొబ్బరి కోకో పారిశ్రామి కవేత్త ఉండాలనేది ప్రభుత్వ విధానం లో వేగ వంత మైన పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ఔత్సాహిక పారి శ్రామిక వేత్తలను ప్రోత్స హించడం జరుగు తుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాల యం నందు మంగళవారం 14వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. 13 వ డిఏఈపిసి లో తీర్మానించిన అంశాలపై తీసుకున్న చర్యలను పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్ కమిటీ సభ్యులకు వివరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రధానమంత్రి ఉపాధి కల్పన, విశ్వకర్మ యోజన ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లు ,బడుగు వికాసం ఎం ఎస్ ఎం ఈ, కోకో పర్మంటేషన్ వంటి పథకాలను సద్విని యోగం చేసుకునేలా యువతకు అవగాహన కల్పించాల న్నారు . ఉపాధికి ఊతం, ఉన్నతికి మార్గమైన క్లస్టర్ డెవలప్మెంట్ పరిశ్రమలు స్థాపన, స్వయం ఉపాధితో పాటు మరో పది మందికి ఉపాధి చూపడానికి జీవితంలో ఉన్నతికి చేరుకోవ డానికి ఎం ఎస్ ఎం ఈ లు దోహదపడతా యన్నారు పరిశ్రమల అనుమతుల కోసం నిర్దేశించిన ఏకగవాక్ష విధానం లో 1721 దరఖాస్తులు లాగా 1656 అనుమతించగా, 61 దరఖాస్తులు వివిధ కారణాల మూలంగా తిరస్కరించబడ్డా యని తెలిపారు ప్రధానమం త్రి విశ్వకర్మ యోజన ద్వారా 6902 దరఖాస్తులు వచ్చా యని దశలవారీగా పరిష్క రించడం జరుగుతుందన్నారు జిల్లావ్యాప్తంగా ఎం ఎస్ ఎంఈ యూనిట్ల స్థాపన రాయితీలతో సంబంధించిన 34 దరఖాస్తు రాగా వీటి మంజూరుకు ప్రతిపాదించిన రూ కోటి 61 లక్షలు కమిటీ సభ్యులు అనుమతితో కలెక్టర్ ఆమోద ముద్ర వేశారు. స్థానికంగా రైతాంగానికి కోకో గింజల ఫర్మెంటేషన్ ప్రక్రియ నిర్వహించడంలో ఇబ్బం దులు ఎదుర్కొంటూ గింజల తయారీలో నాణ్యత ను కోల్పోతున్న దృష్ట్యా కోనసీమ జిల్లాలో కోకో ఫర్మెంటేషన్ కేంద్రాన్ని నాణ్యమైన కోకో గింజలు తయారీకై ప్రాచుర్యం పొందిన కంపెనీతో నెల కొల్పేందుకు వివిధ కంపెనీలు నుండి ప్రతిపాదనలు కోరామని ఆ దిశగా "మండే తేజ్" ఇంటర్నేషనల్ సంస్థ ముం దుకు వచ్చి డిపిఆర్ ను సమర్పించిందన్నారు అదేవిధంగా కంపెనీ ప్రతినిధి నితిన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అనువైన రకాలు సాగు, కోకో లో కాయ కోత అనంతర యాజ మాన్య పద్ధతరైతాంగం ఎంతో కష్టపడి పండించిన కోకో గింజలను గిట్టుబాటు ధరలకు కొనుగోలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ఏడి శివరాం ప్రసాద్, డిఆర్డిఏ పిడి జై చంద్ర గాంధీ ఉద్యాన అధికారి బివి రమణ ఎల్ డి ఎం కేశవ్వర్మ కృషివల కొబ్బరి రైతుల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు అడ్డాల గోపాలకృష్ణ, రైతు ఉత్ప త్తిదారుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఫార్మసీ రంగంలో మెరుగైన అవకాశాలు

**ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల పిల్ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల.**

ప్రజాభూమి గోకవరం :





ఫార్మసీ రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలోని ఆదర్శ కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు అధ్యక్షతన ఉన్నతమైన వ్యక్తులు యొక్క పేర్లను కాలేజీ యొక్క ప్రయోగశాలకు పెట్టె పిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు పాఠశాల, యాజ మాన్యం, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. నోబుల్ బహుమతి పొందిన వెంకటరమణ రామకృష్ణ పేరు పెట్టిన ఫార్మసిటికల్ కెమిస్ట్రీ ల్యాబ్2 ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు విద్యార్థులతో మాట్లాడుతూ ఫార్మసీరంగంలో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేను కూడా ఫార్మా ఇండస్ట్రీలో 30 సంవత్సరాలు పని చేసి, జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగానన్నారు. ఈరోజు ఆదర్శ కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాలకు రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. విద్యార్థులు నేటి కాలానికి అనుకూలంగా అభివృద్ధి చెందాలన్నారు. ఒక మందును బయటకు తీసుకురావడానికి 52 పద్ధతిలో ప్రయోగాలు చేసి బయటకు విడుదల చేస్తారని, పలు విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. కాస్మిక్ ఎనర్జీని ప్రతి విద్యార్థి మనసులో అనుకుని మీ ప్రయత్నాలను కొనసాగిస్తే తప్పకుండా నెరవేరతాయన్నారు. మనసు పెట్టి సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదన్నారు. జీవితంలో త్వరగా స్థిరపడి, మనకంటూ ఒక గుర్తింపును పొందాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లైఫ్ సైన్సస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ మూడో బ్యాచ్ ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఫార్మసిస్టులకు కంబాల శ్రీనివాసరావు సర్టిఫికెట్స్ ను అందజేశారు. అనంతరం యాజమాన్యం, ఉపాధ్యాయులు కంబాల శ్రీనివాసరావుని శాలువాలతో సత్కరించి గణపతి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ లయన్ పి. కనక రాజు, కో-ఆర్డినేటర్ పి. శ్రీనివాసు, వైస్ ప్రిన్సిపాల్ పి. సుజిని, ఎల్.ఎస్.ఎస్.ఎస్.డిసి ట్రైనర్ ఎం.ప్రేమ్ కుమార్, కామేష్, భార్గవి, దీప్తి, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, బత్తిన వీరాంజనేయులు, సాయి, పసల గణేష్, దేశాల నరేష్, కంబాల త్రిమూర్తులు, బుల్లబ్బాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## కాపు జాతి ఖ్యాతిని పెంపొందించుకోవాలి: ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**అవకాశాలు ఎవ్వరూ ఇవ్వరు మనమే అందిపుచ్చుకోవాలి**

**పట్టణ కాపు సంఘం అధ్యక్షునిగా బ్రహ్మాజీరావు ఏకగ్రీవం.**

ప్రజాభూమి,రామచంద్రపురం.





పదవులు పొందిన సంఘ సభ్యులు సంఘంతో పాటు సామాజిక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని అలా జరిగిన నాడు మన జాతి ఖ్యాతిని మరింత పెంపొందించుకున్న వారౌతామని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పట్టణ కాపు సామాజిక వర్గానికి సూచించారు. ఈ మేరకు మగళవారం శ్రీఅరిగెలవీరరాఘవులుకృష్ణవేణి దంపతుల కాపు కళ్యాణ మండపం నందు, పట్టణ కాపు సంఘం గౌరవ అధ్యక్షులు తోటత్రిమూర్తులు అధ్యక్షతన కాపు సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయపరంగా మనకు అవకాశాలు ఎవరూ ఇవ్వరని మనమే అంది పుచ్చుకోవాలని ఆవిధంగా మనం తయారవ్వాలని కాపు సామాజిక వర్గానికి తోట సూచించారు . ఒక వ్యక్తి ఒంటరిగా ఏపని చేయలేడని అదే సంఘటితంగా (ఐక్యత )ఉంటే ఎలాంటి సమస్య అయినా పరిష్కరించుకోవచ్చున్నారు . ఒక వ్యక్తిగా ఉన్నప్పుడు ఏ సమస్య ఉండదని సంఘ సభ్యులుగా గౌరవప్రదమైన పదవుల్లో ఉన్నప్పుడు మాత్రం సంఘంతో పాటు సామాజిక వర్గానికి చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు మసులుకోవాలని తోట ఈ సందర్భంగా హితవు పలికారు. కార్యక్రమంలో తొలుత కాపు సంఘం చేపట్టవలసిన విధివిధానాలపై నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ కాపు సంఘ అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు.

**పట్టణ కాపు సంఘ అధ్యక్షుడుగా బ్రహ్మాజీరావు.**

రామచంద్రపురం పట్టణ కాపు సంఘం అధ్యక్షునిగా తొగరు బ్రహ్మాజీరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,గౌరవ అధ్యక్షులుగా కాపు కళ్యాణ మండపం స్థలదాత అరిగెల నాగేశ్వరరావు, పెమ్మన బోయిన సత్యనారాయణలు ఉపాధ్యక్షులుగా మట్ట దుర్గారావు, అక్కిరెడ్డి శ్రీను ,ఆకుల పెద్ద , సెక్రటరీగా పిట్టా నాని , ట్రెజరర్ అంకం శ్రీనివాస్, సలహాదారులుగాపోలిశెట్టి శ్రీనివాస్ ,నారపరెడ్డి బలరాం ,పెంటపాటి శ్రీను ,పసుపులేటి సత్తిబాబువడ్డీ ఉదయభాను , పోతంశెట్టి కృష్ణ ,ఇతర కార్యవర్గ సభ్యులను ఈసంధర్భంగా ఎన్నుకున్నారు . దీంతో నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ,జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ అభినందించి అభినంది పూలమాలతో సత్కరించారు. అలాగే సమావేశానికి హాజరైన పలువురు కార్యవర్గాన్ని పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## 41వవార్డు 10వ తరగతి అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులు సత్కారం

ప్రజా భూమి విశాఖ జిల్లా





విశాఖ దక్షిణ నియోజకవర్గం 41వ వార్డులో 10వ తరగతి అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులు సత్కారిచిన విశాఖ దక్షిణనియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ 41వవార్డు జనసేన పార్టీ అధ్యక్షులు అంతోని శేఖర్41 వ వార్డు జ్ఞానాపురం పరిధిలో చదువుతు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆవల నీలిమ్మకు (590/600), అకుల హేమ లేత(564/600) విద్యార్థులకు ఆర్థిక సాయం, గిఫ్ట్ ఇస్తున్న శ్రీ వంశీ కృష్ణా శ్రీనివాస్ రాము , అంతోని శేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ కార్యకర్తలు చిన్నబాబు, హరి, జై చంద్ర, గవర రమణ, అనిల్, రాజు, సుధ, సాగర్, రాజు, ఆశా జ్యోతి, సునీత, జైసీత, దేవి, వసంత, లక్ష్మి, వెంకటి, యమునా, కూటమి నాయకులు కర్రీ భోనాజీ రావు, వంక సంజీవి రావు తదితరులు పాల్గొన్నారు

## పేదల అవసరాలకు చేనేత సహకారసంఘాలు కీలకం
### కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



చేనేత సహకార సంఘాలు గ్రామీణ పేదల అవసరాలను కీలక భూమిక పోషిస్తాయని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో 19 చేనేత సహకార సంఘాలకు2025- 26 ఆర్థిక సంవత్సరానికిగాను రూ. 12 కోట్ల 45 లక్షల 50 వేలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రుణాల మంజూరుకు ఆమోదముద్ర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 23 చేనేత సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ రాయితీలతో ప్రోత్సాహకాలు అందించి వారి అభివృద్ధికి హితోదికంగా సహకరించాలన్నారు. జాతీయ హ్యాండ్లూమ్స్ కో- ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ద్వారా నూలు, రంగు రసాయనాలను తదితర సామాగ్రి 50% రాయితీపై అందిస్తూ మేలు చేకూర్చాలన్నారు. ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు రుణాలు అందించడం తోపాటు సహకార సంఘాలు కూడా కార్మికులకు వ్యక్తిగతంగా రుణాలు అందించే అవకాశం కల్పిస్తూ తద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి ఆర్థికంగా, సామాజికంగా ఉన్నతి సాధించేలా కృషి చేయాలన్నారు. చేనేత సహకార సంఘాలు గ్రామీణ పేదల అభివృద్ధి అవసరాలను తీర్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నా యన్నారు. సమాజంలో పేదలు తక్కువ ప్రాతినిధ్యం వహించే వారి ఆర్థిక ప్రయోజనాలను కాపాడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు పెద్దిరెడ్డి, ప్రాంతీయ ఉపసంచాలకులు ధనుంజయ్, వీవర్స్ సర్వీసెస్ సెంటర్ సహాయ సంచాలకులు జ్ఞాన శేఖర్, జిల్లా మానిటరింగ్ అధికారి హరిప్రసాద్, జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఊరి బడి ఉనికి ప్రశ్నార్థకం

### యస్ టియు సిపి యస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం

ప్రజాభూమి పోరుమామిళ్ల:
117 జీవో రద్దు చేసి ఉన్నత పాఠశాలలనుండి 3,4,5 తరగతులు వెనక్కి తీసుకోరావాలనే ఉదేశ్యంతో 1550 ఉన్నత పాఠశాలల్లో 1,2తరగతులను కూడా చేర్చి 1నుండి 10 వరకు ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఆ గ్రామాలలో ప్రాథమిక పాఠశాల కనుమరుగు అవుతుంది.అదే సందర్భంలో తల్లికి వందనం ప్రభుత్వపాఠశాలలకే పరిమితం చేయాలన్న ఉపాధ్యాయ సంఘాల డిమాండ్ ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోక పోవడం ఊరి బడి ఉనికి ప్రశ్నార్థకం అవుతుందని యస్ టియు సిపి యస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రాథమిక విద్యారంగం కాపాడాలని డిమాండ్ చేశారు.

## జయప్రకాష్ ఎన్నిక నిజమైన కార్యకర్తకు దక్కిన గౌరవం

### ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు

ప్రజాభూమి ఒంటిమిట్ట:





కడప జిల్లా డీసీఎంఎస్ (డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ) చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నేత ఎర్రగుండ్ల జయప్రకాష్ నియమితులవ్వడం జిల్లాలో రాజకీయ వర్గాల్లో హర్షాతిరేకానికి దారితీసింది. ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన ఆయనకు ఈ పదవి లభించడం అందరికీ గర్వకారణంగా మారింది.ఈ సందర్భంగా మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు స్పందిస్తూ "జయప్రకాష్ మా మిత్రుడు మాత్రమే కాదు, మా సన్నిహిత సహోదరుడు. ఆయన ఎన్నో సంవత్సరాలుగా ప్రజలతో కలిసి ఉన్నారు. గ్రామీణ స్థాయిలోనే కాదు, జిల్లా స్థాయిలో కూడా విశేష సేవలు అందించారు. డీసీఎంఎస్ చైర్మన్‌గా ఆయన ఎంపిక కావడం నిజంగా ఎంతో సంతోషకరం. పార్టీకి, రైతులకు, సాధారణ ప్రజలకు ఈ పదవిలో ఆయన ఉండడం ఎంతో మేలు చేకూరుతుంది. కడప జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎర్రగుండ్ల జయప్రకాష్ ఎన్నిక నిజమైన కార్యకర్తకు దక్కిన గౌరవం" అని తెలిపారు.ఎర్రగుండ్ల జయప్రకాష్ యువనాయకుడిగా, సేవా దృక్పథంతో ముందుకు సాగిన వ్యక్తి. రాజకీయంగా అనేక పోరాటాల నడుమ ఆయన తనదైన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందించే మనిషిగా, సమస్య పరిష్కారానికి ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగే వ్యక్తిగా ఆయనకు మంచి పేరుంది. అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లను అభినందించిన విజయ జ్యోతి

ప్రజాభూమి, పులివెందుల



వైయస్సార్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ల పనితీరును జిల్లా అధ్యక్షురాలు మంగళవారం జిల్లా కమిటీ ముందు వెల్లడించారు. కోఆర్డినేటర్ల పనితీరులోమొదటి స్థానంలో మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి (పులివెందుల) రెండవ స్థానంలో ఇర్ఫాన్ బాషా (ప్రొద్దుటూరు) మూడో స్థానంలో శివ మోహన్ రెడ్డి (జమ్మలమడుగు) మెరుగైన ఫలితాలు సాధించారన్నారు. ఈ సంద ర్భంగా ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ భాష, శివ మోహన్ రెడ్డి లను విజయ జ్యోతి దుశ్యాలవాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడి పని చేశారన్నారు. వచ్చే సార్వత్రికఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇంకా ముందుకు పోవాలన్నారు.

## రక్తదానం చేద్దాం ప్రాణదాతలు అవుదాం

ప్రజాభూమి, పులివెందుల




రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలు కావాల ని ఎస్ఎంఎస్ జిఎం శ్రీనివాసరావు సీనియర్ మేనేజర్ రామకృష్ణ డిజిఎం రాములు అన్నారు. మంగళవారం తుమ్మలపల్లి ఎస్ఎంఎస్ క్వార్టర్స్ లో రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎంఎస్ కంపెనీ మాజీ చైర్మన్ అభయ్ సన్ చీటీ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు . రక్తదాన శిబిరంలో సుమారు వందమంది కార్మికులు రక్తదానం చేశారు. రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలు కాపాడినట్లు అవుతుందన్నారు. రక్తదానంపై ఎటువంటి అపో హాలు పెట్టుకోవద్దన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల మన ఆరోగ్యంతో పాటు ఇతరుల ప్రాణాలు కాపాడినట్లు అవుతుం దన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు రక్తదానం చేసేం దుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ పవన్ కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ కుమార్, అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడుమూరు లక్ష్మీదేవి నేత్రదానం


ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం కచేరి రోడ్ లోని నాగయ్య ఆశ్రమంలో నివాసం ఉంటున్న కడుమూరు లక్ష్మీ దేవి (50 సంవత్సరాలు) మంగళవారం మరణించ డం తో ఆశ్రమం నిర్వాహకులు రమాదేవి, అంధుల ఆశ్రమం నిర్వాహకులు రామ్ మోహన్ , వెంకటేష్, వెంకటమ్మ, గంగమ్మ లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నిషియన్ హరీశ్ తో కలిసి అంధుల ఆశ్రమం వెళ్ళి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణా నంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన 7093204 537 లేదా 9966509364 లకు సమాచారం ఇచ్చి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులకు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## దొంగలకు దేహశుద్ధి...పోలీసులకు అప్పగింత

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపు రం గ్రామ పొలాలలో సోమవారం రాత్రి దొంగలు హల్ చల్ చేశారు. వెంకటాపురం పొలాలలో సోమవారం రాత్రి ముగ్గురు దొంగలు కేబుల్ వైర్లు దొంగలిస్తుండగా రైతులు అప్రమత్తమై వారిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే ఇద్దరు దొంగలు పారిపోగా ఒక దొంగకు దేశ శుద్ధి చేసి పోలీసులకు అప్పజెప్పారు. ఇదిలా ఉంటే పారిపో యిన దొంగలు మంగళవారం ఉదయం అదే గ్రామ తోటలలో మోటర్లు దొంగతనం చేసేందుకు మరల ప్రయత్నం చేశారు అయితే మరోసారి రైతుల కంటపడి ఒకడు దొరికిపోగా మరొకడు తప్పించుకొ ని పరారయ్యాడు. పట్టుకున్న దొంగలను పోలీసుల కు అప్పజెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు.నగిరిగు ట్ట కు చెందిన ఒక వ్యక్తి ఉన్నట్లు సమాచారం.

## శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి మత్స్య సహకార సంఘం సర్వ సభ్య సమావేషం నిర్వహించిన యఫ్ డి ఓ బాలరాజు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండల తెలుగు గంగ ప్రాజెక్టు నందు గల మత్స్య క్షేత్రం నందు సర్వ సభ్యసమావేశం నిర్వహించిన యఫ్ డి ఓ బాలరాజు. బాలరాజు మాట్లాడుతూ సమావేశం నిర్వహించడానికి ముఖ్య కారణం సంగం ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటి వరకు బ్యాంకు అకౌంట్ లేదని, అప్పటి నుండి సంగం అడిట్ కాలేదని, మరియు సంగం సొసైటీ ఎన్నికలు నిర్వహించుట గురించి సమావేశం నిర్వహించమన్నారు. సమావేశం నిర్వహించే తేదీని ముందే సభ్యులు అందరికి తెలిపామన్నారు. కాని కొంత మంది సభ్యులు హాజరు కాలేదని, వచ్చిన సభ్యులతో సమావేశం నిర్వహించమన్నారు. వచ్చిన సభ్యులతో మినిట్ బుక్ లొ తీర్మానం వ్రాసి సంతకాలు చేయించామన్నారు. అందరూ ఒక యూనిటీ గా ఉండి సొసైటీ ని ముందుకు తీసుకెళకాలని తెలిపారు. మరియు త్వరలో నే సొసైటీ ఎన్నికలు జరగటానికి అప్రూవల్ వచ్చిన వెంటనే ఎన్నికలు నిర్వహించి సొసైటీ అధ్యక్షులను ఏర్పాటు చేస్తామన్నారు. ఇది చివరి అవకాశం అని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయంలో రికార్డులు తనిఖీ

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని శెట్టివారిపల్లెలో మంగళవారం ఎంపీడీవో ముకుంద రెడ్డి గ్రామ సందర్శనం కార్యక్రమంలో సచివాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఇబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అలాగే అంగన్వాడీ స్కూల్, ఉపాధి హామీ పనులు, పారిశుద్ధ్యం, నీటి తొట్టి, ఎస్ డబ్ల్యు పి సి, తాగునీటి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస, ఖాదర్ బాషా, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో ఉచిత బస్సు సౌకర్యం : ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

ప్రజా భూమి, కడప అర్బన్ :



ఏపీ రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభమవుతుందని ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం కడప ఆర్టిసి బస్టాండుకు చేరుకున్న చైర్మన్ కు డి ఎం డిల్లేశ్వరరావు స్వాగతం పలికారు. బస్టాండ్ ఆవరణలో మొక్క నాటారు. ఆర్టిసి బస్టాండ్, ఆర్టీసీ గ్యారేజీ, కార్గో సేవలు, ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం ఉందా లేదా, నూతన బస్టాండులో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించారు. ప్రయాణికులకు అందుతున్న సేవలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండులలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు. నివేదికను తయారుచేసి ముఖ్యమంత్రి దఅష్టికి తీసుకువెళతామన్నారు. ఎక్కడ ఏమి అవసరమో వాటిని సమకూర్చి మెరుగైన సౌకర్యాలను అందుబాటులోనికి తీసుకువస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు త్వరలో ఉచిత బస్సుల సౌకర్యాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. ఆర్టీసీ ఆసుపత్రి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆర్ ఎం, ఇడి, డి ఎం బాగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. మరిన్ని విద్యుత్ బస్సులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మోడ్రన్ బస్ స్టేషన్లు, జోన్-1, జోన్ -2 డిపోలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుందన్నారు. ఒక నెలలో నగరంలో సిటీ బస్సులను అందుబాటులోనికి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఆర్ ఎం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మెరుగైన రవాణా సౌకర్యాన్ని ప్రజలకు కనిపిస్తున్నామని పేర్కొన్నారు. ఇయు నాయకులు చైర్మన్ ను సన్మానించారు. కార్యక్రమంలో ఈడి చంద్రశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ కన్యాకుమారి, సూపరింటెండెంట్ మంజుల, ఇయు అధ్యక్షులు కుమార్, కార్యదర్శి రాజశేఖర్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 12వ పిఆర్‌సి చైర్మన్‌ను తక్షణమే నియమించాలి

### యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్

ప్రజా భూమి, కడప అర్బన్ :




12వ వేతన సవరణ సంఘానికి (పిఆర్‌సి) తక్షణమే చైర్మన్‌ను నియమించాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని యుటిఎఫ్ భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే పిఆర్‌సి కమిషన్‌ను నియమిస్తామని, సకాలంలో డిఎలు ఇస్తామని, పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని హామీలు గుప్పించి, తీరా అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించారని విమర్శించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 మాసాలు పూర్తవుతున్నా ఇప్పటికీ 12వ పిఆర్‌సి చైర్మను నియమించకపోవడం దారురణమని వాపోయారు. 12వ పిఆర్‌సి చైర్మన్‌ను నియమించి, విధి విధానాలను రూపొందించి, సంఘాలతో చర్చలు నిర్వహించి ఐఆర్ ప్రకటించి అమలు చేసేందుకు మరింత జాప్యం నెలకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన మూడు డిఎలు ఇప్పటికీ చెల్లించలేదని, మరొక డిఎ జూలైకి రాబోతుందని, ఇప్పటికైనా పెండింగ్ డిఎలను తక్షణం చెల్లించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను రోడ్ మ్యాప్ ప్రకటించి, పూర్తిస్థాయిలో చెల్లింపులు చేపట్టకుండా కేవలం రూ.7500 కోట్లు మాత్రమే చెల్లించి, మిగతా రూ. 25 వేలకోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత ఇవ్వకపోవడం తగదన్నారు. 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం 2017లో ఇచ్చిన మెమో 57ని ఇంత వరకు అమలు చేయకపోవడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో వ్యతిరేకత నెలకొని ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ ఉద్యమ కార్యాచరణ తీసుకుంటుందని హెచ్చరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీ రాజా, ఎన్.నవ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విద్యారంగ వినాశకారి అయిన 117 జీవోను రద్దు చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం, జీవోను బేషరతుగా రద్దు చేయకుండా, ప్రత్యామ్నాయ విధానం పేరుతో కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్‌ను ప్రవేశపెట్టే పేరుతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలలను మూసి వేస్తున్నారని ఆరోపించారు. విలీన విద్య పేరుతో ఊరి బడి దూరమైతే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీకి ఒక మోడల్ ప్రాథమిక పాఠశాలలను అన్ని హంగులతో ఏర్పాటు చేయాలని, మిగిలిన ప్రాథమికపాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. 60 మంది విద్యార్థులు దాటిన ప్రాథమికోన్నత పాఠశాలలను హైస్కూళ్లుగా అప్ గ్రేడ్ చేసి, మిగిలిన యూపీ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, గౌరవ అధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, కె.చెన్నయ్య, సి.శ్రీనివాసులు, ఎస్.ఎజాస్ అహ్మద్, మురళీకృష్ణ, ప్రసన్న లక్ష్మి, ఎన్.చంద్ర ఓబుల్ రెడ్డి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరి, డి.క్రిష్ణారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, ఐక్య ఉపాధ్యాయ పత్రిక జిల్లా ఇన్‌ఛార్జి జి.గోపీనాథ్ పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కరువు : వైసిపి

ప్రజా భూమి, కడప




చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని వైసిపి కడప జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు తెలుగు పులి వెంకట సుబ్బమ్మ, నగర అధ్యక్షురాలు బండి దీప్తి అన్నారు. ఉద్యోగాల పేరుతో మహిళలను వంచిస్తున్న కడప ఎమ్మెల్యే పిఎ వాహిద్‌పై ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం దారుణం అన్నారు. సోమవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహిళా ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న కడపలో మహిళకు అన్యాయం జరిగిందన్నారు. స్వయాన ఎమ్మెల్యే పిఎ మహిళలను మోసం చేస్తున్నా ఇంతవరకు ఎమ్మెల్యే స్పందించలేదు అన్నారు. బాధిత మహిళకు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని ఈ సందర్భంగా వారు అన్నారు. వాహిద్‌పై గృహహింస చట్టం, హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రగల్భాలు పలకడం కాదని, ఆమె వద్ద పనిచేసే పిఎ మహిళలను మోసం చేస్తున్నాడని, ముందు అది గమనించండి అని హితవు పలికారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడంపై ఉన్న శ్రద్ధ మహిళలకు న్యాయం చేసే దాని పై పెట్టాలన్నారు. విలేకరుల సమావేశంలో మహిళ వైసిపి నాయకులు రత్నకుమారి, నారాయణమ్మ, శాంతమ్మ, మూలే సరస్వతి, మరియలు, శ్రీదేవి పాల్గొన్నారు.

## పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు అరుదైన గౌరవం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కు కేంద్రం నుండి అరుదైన గౌరవం దక్కింది. వియత్నాంలోని హొచిమిన్హ్ నగరంలో మే 1 నుండి 6వ తేదీ వరకు జరగబోయే బౌద్ధ ధార్మిక కార్యక్రమానికి భారత దేశం నుండి బుద్ధ భగవానుని పవిత్ర అవశేషాలను (కపిల్వాస్తు అవశేషాలు)ప్రదర్శించే నిర్వహణ బాధ్యతలను కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు అప్పగిస్తూ పీఎంవో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వియత్నాం ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో భారత ప్రభుత్వం దేశంలోని వివిధ ప్రాంతాల్లో భద్రపరిచిన బుద్ధుడి పవిత్ర అస్థికలు, అవశేషాలను పటిష్ట భద్రత నడుమ న్యూఢిల్లీ నుండి భారత వైమానిక దళానికి (ఐఎఎఫ్(ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఎయిర్ క్రాఫ్ట్) చెందిన ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్ లో తీసుకెళ్లనుంది. బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హొచిమిన్హ్ నగరంలో ప్రదర్శించనుంది. తద్వారా వియత్నాం, భారతదేశ బౌద్ధ సమాజాలు, ప్రజల మధ్య దీర్ఘకాలిక, స్నేహపూర్వక సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. బౌద్ధ మతం పరిఢవిల్లిన భారత నేల నుండి తీసుకెళ్లిన బుద్ధుడి పవిత్ర అవశేషాలను ప్రదర్శన తర్వాత మంత్రుల బృందం భారత్ తరలించనుంది. పీఎంవో ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ బుధవారం సాయంత్రం న్యూఢిల్లీ వెళ్లనున్నారు. సమాచారం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ తనకు లభించిన అవకాశం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజాభూమి


## పాక వెంకట సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన బొంతల కృష్ణ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రాజ్యసభ ఉప ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక వెంకట సత్యనారాయణ కు హార్దిక శుభాకాంక్షలు అని ప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా బొంతల కృష్ణ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలలో అపర కుబేరులకే రాజ్యసభకు వెళ్ళుటకు అవకాశం ఉంటుందని తెలిపారు.కానీ ఒక్క భారతీయ జనతా పార్టీలో మాత్రమే నిబద్ధతతో పనిచేసే సామాన్య కార్యకర్తను కూడా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అలాంటి వ్యక్తులలో పాక వెంకట సత్యనారాయణ బిజెపి సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న కార్యదీక్షాపరుడని తెలిపారు..పాక వెంకట సత్యనారాయణ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలనిబొంతలకృషఆకాంక్షించారు.

## ట్రెజరీ జిల్లా మహిళా కార్యదర్శిని సన్మానించిన ఏపీ ఎన్జీవో సంఘం నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ట్రెజరీ నుండి జిల్లా మహిళా కార్యదర్శిగా ఎంపికైన హేమలతను ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సభ్యులు ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగులు ట్రెజరీ కార్యాలయ ఆవరణలో సన్మానించి వారికిఅభినందనలుతెలియజేశారు ఉద్యోగులకు సకాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సర్వీసు కార్యక్రమాలను చేయాలని ఈ సందర్భంగా వక్తలు ట్రెజరీ అధికారులకు తెలియజేశారు ఇందులో పాల్గొన్న వారిలో ఏపీ ఎన్జీవో అసోసియేష మార్కాపురం తాలూకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బి వి శ్రీనివాస శాస్త్రి మరియు వడ్లమాని శ్రీనివాసు గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు గ్రేడ్ 3 గ్రేడ్ 4 ఇద్దరు పంచాయతీ విభాగాల కార్యదర్శులు మండల ప్రజా పరిషత్ సిబ్బంది రామసుబ్బారెడ్డి టైపిస్టు డిఇఓ మల్లికార్జున్ రెహమాన్ పాల్గొన్నారు

## గ్యాస్ గోడౌన్లను తనిఖీ చేసిన అధికారులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం లోని గ్యాస్ ,రేషన్ గోడౌన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తాసిల్దార్ చిరంజీవి,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గ్యాస్ గోడౌన్ లో ప్రమాదాలు జరిగేటప్పుడు అత్యవసర సమయాల్లో తీసుకునే చర్యలపై సిబ్బందికి సూచనలు ఇచ్చిన అగ్నిమాపక శాఖ అధికారులు.అక్రమ రేషన్ బియ్యం పలు ప్రాంతాలలో పెద్ద ఎత్తున పట్టుబడటంతో రేషన్ గోడౌన్లను ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపిన అధికారులు

## విహారయాత్రకు విద్యార్థులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సమగ్ర శిక్ష ద్వారా హిందూపురం, మడకశిర నియోజకవర్గంలోని 50 మంది విద్యార్థులు మంగళవారం విహారయాత్రకు బయలుదేరి వెళ్లారు. హిందూపురం పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద బస్సును హిందూపురం ఎంఈఓ గంగప్ప, పరిగి ఎంఇఓ శేషాచలంలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విజ్ఞాన విహారయాత్రలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు విషయపరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ప్రత్యక్షంగా ప్రయోగాలను పరిశీలించడం ద్వారా మేధస్సు పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విహారయాత్రలో విద్యార్థులు బెంగళూరులోని విశ్వేశ్వరయ్య మ్యూజియం, ఈషా ఫౌండేషన్, అక్వేరియం, జంతు ప్రదర్శనశాల తదితర వాటిని సందర్శిస్తారని ఎంఈఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, సూర్యనారాయణ, చలపతి, పావని, జగదీష్, నాగేంద్ర, సత్యవాణి, విష్ణు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మం గారి సన్నిధిలో బుల్లి తెర నటులు

ప్రజాభూమి. :బ్రహ్మంగారి మఠం



ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠంలో మంగళవారం నాడు బుల్లి తెర నటి వనిత,జబర్దస్త్ కామెడీ షో ఫేం ఫణి,సందడి చేశారు ముందుగా శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకుని అనంతరం స్వామి వారి 8వ తరం వంశస్థులు పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ వెంకటాద్రి స్వాముల వారిని వారి నివాసంలో కలిసి వారి ఆశీర్వచనములు పొందారు అనంతరం వారికి వెంకటాద్రి స్వాముల వారు తీర్థప్రసాదాలను స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. మరియు స్వామి నివాసగృహం, పోలేరమ్మ నిప్పు తెచ్చిన రచ్చబండ,పోలేరమ్మ గుడి దర్శనం చేసుకున్నారు.

## డిసిసిబి, డిసిఎంఎస్ చైర్మన్లు నియామకం

### డిసిసిబి చైర్మన్‌గా బి.సూర్యనారాయణరెడ్డి

పజాభూమి.కడప



ప్రభుత్వం నామినేటెడ్ పదవుల నియామకాలను వేగవంతం చేసింది. రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మూడు, నాలుగు దఫాలుగా నామినేటెడ్ పోస్టులకు నియామకాలు చేపట్టిన సంగతి తెలిసిందే. సోమవారం జిల్లాకు చెందిన ప్రధాన సహకార బ్యాంకుల సంఘాల సంస్థలైన డిసిఎంఎస్, డిసిసిబి చైర్మన్ పదవులకు అభ్యర్థులను నియమించింది. డిసిసిబి చైర్మన్‌గా అట్లూరు మండలానికి చెందిన బి.సూర్య నారాయణరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్‌గా యర్రగండ్ల జయప్రకాష్ నియమితులయ్యారు. డిసిసిబి చైర్మన్ బి.సూర్యనారాయణరెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌లతో సన్నిహిత సంబంధాలు ఉన్న నేపథ్యంలో చైర్మన్ పదవులు లభించినట్లు తెలుస్తోంది. డిసిఎంఎస్ చైర్మన్ పదవి యర్రగండ్ల జయప్రకాష్ అనూహ్యంగా లభించడం చర్చనీయాంశంగా మారింది.

## పాకిస్తాన్ చేస్తున్న ఉగ్రవాదన్ని అంతం చేయాలి

### భారత్ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారు. ఖబడ్దార్ పాకిస్తాన్

### ఏలేశ్వరం మండల మొబైల్ సెంటర్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్...

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




కాశ్మీర్ లోని పెహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడి సంఘటనలో మృతి చెందిన 28 మంది యాత్రికులకు ఆత్మకు శాంతి కలగాలంటే పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని మండలంలోని మొబైల్ సెండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ మంగళవారం పిలుపునిచ్చింది. స్థానిక బాలాజీ చౌక్ వద్ద ఏలేశ్వరం మండలం మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. తొలుత వారు ఊరేగింపుగా గ్రామ పుర వీదుల్లో ర్యాలీ జరుగుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం నశించాలి, ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతి కలగాలి, వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఎండి అధికార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే విభిన్నమతాలతో భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఏకైక దేశం భారతదేశమన్నారు. పాకిస్తాన్ ఎన్ని కుట్రలు,, కుతంత్రాలు చేసిన భారతదేశ ఔన్నత్యాన్ని దెబ్బతీయ లేరని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో భారత్ ప్రధానమంత్రి మోదీ తీసుకునే ఏ నిర్ణయానికైనా రాజకీయాలకతీతంగా ప్రతి భారతీయుడు కట్టుబడి ఉండాలని మండల మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది . మా దేశ మతాల మధ్య చిచ్చుపెట్టే ఏ దేశాన్ని అయినా ఎదుర్కోగల సత్తా మాకు ఉందని వారన్నారు. ఇప్పటికే మా దేశం నుండి పాకిస్తాన్ కు వెళ్లే నీటిని నిలుపుదల చేసి పాకిస్తాన్ కు సరైన సమాధానం కేంద్ర ప్రభుత్వం చెప్పిందని, సరిహద్దుల్లో బలగాల మోహరింపు చేసి పాకిస్తాన్ కవ్వింపు చర్యలను ఎండగట్టేందుకు మా సైన్యం సిద్ధంగా ఉందన్నారు. ఇదే కోవలో ప్రతి భారతీయుడు పాకిస్తాన్ తో యుద్ధానికి సిద్ధంగా ఉన్నారంటూ వారన్నారు. ఈ కార్యక్రమంలో జెడి మొబైల్స్ ధనబాబు, సాయిదేవి ఎలక్ట్రానిక్స్ చంటిబాబు, లక్ష్మీ మొబైల్స్ ఫణి, అనుమొబైల్స్ రామకృష్ణ, రంగ మొబైల్స్ రంగ, శివ మొబైల్ శివ అలాగే యూనియన్ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా బందోబస్త్ పై సమీక్షా

ప్రజాభుమి ప్రతినిధి, విజయవాడ:



మే రెండవ తేదిన రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వస్తున్న నేపధ్యంలో ఈ కార్యక్రమంలో పాల్గొవడానికి ప్రముఖులు, వి.వి.ఐ.పి.లు, వి.ఐ.పి. మరియు ప్రజలు నగరం మీదుగా ప్రయాణిస్తున్న నేపధ్యంలో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనర్ రేట్ పరిదిలో శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మరియు బంధోబస్త్ కు తీసుకొవల్సిన ఏర్పాట్ల గురించి మంగళవారం నగర పోలీసు కమిషనర్ కార్యాలయం నందు ఇన్ ఛార్జ్ పోలీసు కమిషనర్ సర్వశ్రేష్ఠ త్రిపాటి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి.కె.జి.వి.సరిత అధ్యక్షతన నగరంలోని ఇతర పోలీసు అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మే రెండవ తేదిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపధ్యంలో కార్యక్రమమునకు విచ్చేయు ప్రముఖుల భద్రత మరియు కార్యక్రమానికి వెళ్ళే రూట్ మార్గాల గుండా ఏర్పాటు చేస్తున్న కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను, పార్కింగ్ ప్రదేశాలు మొదలగు వివరాలపై పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, కార్యక్రమం గురించి క్షుణ్ణంగా వివరిస్తూ ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, కార్యక్రమమునకు విచ్చేయు ప్రముఖులు మరియు ప్రజలు ప్రయాణించు అన్ని రూట్లను గురించి క్షుణ్ణంగా వివరిస్తూ బందోబస్త్ ఏర్పాట్లను వివరించడం జరిగింది. అదేవిధంగా ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీచేయడంతో పాటు, తగు సూచనలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు కె.జి.వి.సరిత ఎ.బి.టి.ఎస్.ఉదయారాణి , కృష్ణ మూర్తి నాయుడు , ఎస్.వి.డి.ప్రసాద్ ఏ.డి.సి.పి.లు శ్రీ జి.రామకృష్ణ , శ్రీ ఏం.రాజారావు, కె.కోటేశ్వర రావు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్నీ చర్యలు చేపట్టండి

### నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన నిమిత్తం అవసరమైన నైపుణ్యాల పెంపునకు కృషి చేయండి: జిల్లా కలెక్టర్

ప్రజాభుమి ప్రతినిధి,చిత్తూరు:




జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్నీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉపాది అవకాశాల పెంపులో భాగంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమల శాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన నిమిత్తం వారికి అవసరమైన నైపుణ్యాల పెంపునకు చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లాలో గల పరిశ్రమలకు అవసరమైన శిక్షణ కలిగిన సిబ్బంది నిమిత్తం సంబందిత పరిశ్రమలతో సమన్వయం చేసుకుని శిక్షణ ఇప్పించడంతో పాటు సర్టిఫికెట్ అందజేయడం సంబందిత అంశాలను జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జిల్లా పరిశ్రమ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని తద్వారా ఉపాధి అవకాశాల పెంపుతో పాటు పరిశ్రమలకు అవసరమైన సిబ్బందికి కొరత ఉండదని ఈ దిశగా పనిచేయాలన్నారు. పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ప్రోత్సాహకాలు పొందిన పరిశ్రమల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఏం ఎస్ ఏం ఈ పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఏ పి ఐ ఐ సి ద్వారా ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన ల్యాండ్ ను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇది వరకే పరిశ్రమల స్థాపనకు కొరకు భూమి కేటాయింపులు చేసుకున్నవారు పరిశ్రమలను స్థాపించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు రూ. 557 కోట్లతో 61,619 మందికి ఉపాది కల్పించేలా 15,371 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఉదయం పోర్టల్ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. సింగల్ డెస్క్ పోర్టల్ కింద 05 మార్చి 2025 నుండి 26 ఏప్రిల్ 2025 వరకు 234 దరఖాస్తులు స్వీకరించగా 222 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయడమైనదని తెలిపారు. పి ఎం విశ్వకర్మ యోజన కింద శిక్షణ పొందిన వారి నుండి అందిన అప్లికేషన్ లలో 385 మందికి ఋణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎం ఎస్ ఎం ఈ ల ఏర్పాటుకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిఎం ఇండస్ట్రీస్ వెంకట్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుబ్బారావు, ఎల్డీఎం హరీష్, డిపిఓ సుధాకర్ రావు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు మురళి కృష్ణా, మధుసూదన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ ఇస్మాయిల్, జిల్లా పండ్ల సమాఖ్య సభ్యులు బాబీ, ఎస్ ఎస్ సి సి ఐ చైర్మన్ డేవిడ్ బ్రెయినాడ్ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య జయంతిని పురస్కరించుకునిమున్సిపల్ కార్మికుల రక్తదానం

ప్రజాభుమికడప అర్బన్



పుచ్చలపల్లి సుందరయ్య 112 వ జయంతిని పురస్కరించుకుని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సోమవారం కార్పొరేషన్ ఎదుట ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కమిషనర్ మనోజ్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో మున్సిపల్ కార్మికులు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. రక్తం అవసరం ఉన్నవారికి ఇలాంటి శిబిరాలు ద్వారా సేకరించిన రక్తం ఉపయోగపడుతుందని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి అవసరాలు తీరుతాయని పేర్కొన్నారు. ఇలాంటి పనులు చేస్తున్న వారిని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిఐటియు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, పి.వెంకటసుబ్బయ్య, మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు సుంకర రవి, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపాలు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ్, ఉపాధ్యక్షులు ప్రకాష్, సిఐటియు నగర కమిటీ సభ్యులు సుంకర కిరణ్ మాట్లాడారు. పుచ్చలపల్లి సుందరయ్య 1913లో నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో పెద్ద భూస్వామ్య కుటుంబంలో జన్మించారని తెలిపారు. ఆయన చిన్నతనం నుంచి పేదలు, బడుగు, బలహీన వర్గాల అంటే చాలా మక్కువని చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా నెల్లూరు జిల్లా అలగానిపాడులో వ్యవసాయ కూలీ సంఘం ఏర్పాటు చేసి వ్యవసాయ కూలీలకు సంక్షేమం, పేదల ఆరోగ్యం, బాగోగులు దగ్గరుండి చూసేవారని పేర్కొన్నారు. అలాంటి వారి జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ యూనియన్ పిలుపును అందిపుచ్చుకుని కార్మికులు రక్తదానం చేయడం చాలా ఆనందకరమని తెలిపారు. కడప నగర వాసుల మలినాలను తీసివేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కార్మికులు నగరాన్ని సుందరంగా దిద్దడంలో, మంచినీరు, విద్యుత్ దీపాలు సక్రమంగా ఉంచడంలో గాని కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. రక్తదానం చేయడం గర్వించదగ్గ విషయని పేర్కొన్నారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉంటే వారికి ఉపయోగపడటానికి రక్తదానం చేయడం మంచిదన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అధికారులు, నగర నాయకులు శ్రీధర్, నాగరాజు, అరుణ్, శీను, దాము, నాగయ్య, స్టీఫెన్, పవన్, కృష్ణ, దస్తగిరి, మొదీన్, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677